

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



Voice of the leader

ఏదైనా మంచి పని కోసం వెనకడుగు వేయకుండా పోరాడితే దానిని పట్టుదల అంటారు. కసితో కూల్చడమే లక్ష్యంగా పని చేస్తే దానిని సైకోతత్వం అంటారు. రాష్ట్రంలో ఎన్నో రోడ్లు అధ్వాన్నంగా వుంటే ఈ ప్రభుత్వానికి ఇప్పటం రోడ్డు మాత్రమే ఎందుకు కనిపిస్తుంది? మీరు ఎలాగూ మారరు. ప్రజలే మిమ్మల్ని మార్చేస్తారు.

FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH

# అభివృద్ధి నమూనా చూపిన చంద్రబాబు

### ఇది వైసీపీ మంత్రి మాటే



- చంద్రబాబు హయాంలో 39,450 పరిశ్రమలు ఏర్పాటు
- 5,13,350మందికి ఉద్యోగావకాశాలు
- వైసీపీ మంత్రి అసెంబ్లీలో లిఖితపూర్వక సమాధానం
- వాస్తవ పత్రాన్ని విడుదల చేసిన లోకేష్
- విశాఖ సమ్మిట్ అంతా ఫేక్
- సచివాలయ సిబ్బందిని కొనసాగిస్తాం



విభజిత ఆంధ్రప్రదేశ్ లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభివృద్ధి వికేంద్రీకరణ చేసి చూపించారు. అన్ని జిల్లాలలో ఆయా ప్రాంత భౌగోళిక పరిస్థితులను పరిగణలోకి తీసుకొని పరిశ్రమలు నెలకొల్పారు. టిడిపి హయాంలో కేవలం 5సంవత్సరాల కాలంలోనే 39,450 పరిశ్రమలు ఏర్పాటై, 5,13,350 మందికి ఉద్యోగావకాశాలు లభించాయి. ఇది టిడిపి నాయకులు చెప్పే మాట కాదు. అధికార పార్టీకి చెందిన మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి సాక్షాత్తు శాసనసభకు ఇచ్చిన లిఖిత పూర్వక సమాధానం. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తమ హయాంలో ఏర్పాటైన పరిశ్రమల ముందు నిల్చొని సెల్ఫీ లు దిగి, వైసీపీ నాయకులు సవాల్ విసిరారు. వైసీపీ హయాంలో ఏర్పాటైన ఒక్క పరిశ్రమ ముందు అయినా నిలబడి ఈ విధంగా సెల్ఫీ దిగే దమ్ముందా? అని లోకేష్ విసిరిన ఛాలెంజ్‌కి ఇప్పటివరకు ఏ ఒక్కరూ ముందుకు రాకపోవటం గమనార్హం. ఈ నేపథ్యంలోనే విశాఖలో గ్లోబల్ సమ్మిట్ పేరుతో అధికార పార్టీ చేసిన హడావుడి రాష్ట్రానికే అవమానంగా

II,IIIలో






పెట్టుబడుల సదస్సు, హహ్హ,హహ్హ సూపర్ కామెడీ!

# పెద్దిరెడ్డి ఇలాకాలో వైసీపీకి భారీ గండి

### లోకేష్ సమక్షంలో పీలేరులో సంచలన పరిణామం

- చేతులు కలిపిన నల్లారి, ప్రతాప్ రెడ్డి
- 1500 కుటుంబాలు టిడిపిలో చేరిక
- ఊరూరూ తిరిగి వైసీపీ బాగోతం బయటపెడతానన్న ప్రతాపరెడ్డి
- పీలేరులో గెలుపును చంద్రన్నకు కానుకగా ఇస్తామని ప్రతిన



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో సంచలన పరిణామం చోటుచేసుకున్నది. గత నాలుగు దశాబ్దాలుగా భిన్న ధృవాలుగా వున్న పీలేరు నియోజకవర్గ నాయకులు ఏకమయ్యారు. నల్లారి కుటుంబానికి వ్యతిరేకంగా 40 సంవత్సరాలుగా పోరాడుతున్న ప్రముఖ వైసీపీ నాయకుడు, కలికిరి

IVలో

# పీలేరులో రెండోరోజూ యువనేతకు నీరాజనాలు

యువనేతను కలిసిన సీనియర్ నేత కంభంపాటి - కిషోర్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో భారీగా పార్టీలో చేరికలు







టీడిపి యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 36వ రోజు (సోమవారం) పీలేరు నియోజకవర్గం కలికిరి మండలంలో కొనసాగింది. పీలేరు నియోజకవర్గంలో వరుసగా రెండోరోజుకూడా యువనేతకు ప్రజలు బ్రహ్మారథం పట్టారు. పీలేరు మండలం వేపులబయలు విడిది కేంద్రం నుంచి పాదయాత్ర ప్రారంభమైంది. పెదబయలులో బిసిలతో యువనేత ముఖాముఖి సమావేశమయ్యారు. అయ్యవారిపల్లివద్ద మహిళలు హారతులు పట్టి స్వాగతం



పలికారు. శివపురం వద్ద గ్రామస్థులు ఘనస్వాగతం పలికారు. శివపురం అంకాళమ్మ గుడివద్ద నగర సామాజికవర్గీయులు యువనేతను కలిసి సమస్యలపై వినతిపత్రం సమర్పించారు.

తిమ్మిరెడ్డిగారిపల్లి,భోయపల్లిలో స్థానికులు యువనేతకకు ఘనస్వాగతం పలికారు. ఎల్లంపల్లి గ్రామప్రజలు యువనేతను పుష్పగుచ్ఛాలతో స్వాగతించారు.



చింతలవారిపల్లి గ్రామప్రజలు పెద్దఎత్తున యువనేతకు హారతులుపట్టారు. కొర్లకుంటలో యువకులు కేరింతలు కొడుతూ యువనేతకు నీరాజనాలు పలికారు. సత్యాపురం, కొర్లకుంట గ్రామప్రజలు హారతులిచ్చారు. మండల కేంద్రం కలికిరిలో యువనేతకు స్థానిక ప్రజలు, అభిమానులు, పార్టీ శ్రేణులు ఘనస్వాగతం పలికారు. లోకేష్ ని చూసేందుకు జనం ముఖ్యంగా యువతీయువకులు పెద్దఎత్తున రోడ్లపైకి వచ్చారు. మహిళలు, యువత, వృద్ధులను కలిసి ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలు తెలుసుకున్నారు. నిత్యావసర



సరుకుల ధరలు, పన్నుల భారంతో బతుకు భారం గా మారిందని లోకేష్ ఎదుట మహిళలు వాపోయారు. కలికిరి ఇందిరమ్మ నగర్ వాసులు యువనేతను హారతులిచ్చి స్వాగతించారు. నియోజకవర్గ టీడిపి ఇన్ చార్జి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో వైసిపి నాయకుడు, కలికిరి సర్పంచ్ ఆర్ ప్రతాప్ రెడ్డి, మహల్ మాజీ సర్పంచ్ వై. సతీష్ రెడ్డి, ఎనుగొండపాలెం మాజీ



ఎంపిటిసి ఏ. శ్రీనివాసుల నాయుడులతో సహా 1500 కుటుంబాలు యువనేత సమక్షంలో టిడిపిలో చేరాయి. యువనేత వారిని పసుపు కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

**యువనేత ఎదుట వ్యక్తమైన అభిప్రాయాలు:**

ఖాదర్ ఖాన్, ఎర్రకోటపల్లి, కలగడ మండలం: నేను 2020లో ఎంఎస్సీ ఎన్విరాన్ మెంట్ సైన్స్ చదివాను. నా తమ్ముడు హసన్ అలీ ఐ.ఐడి పూర్తిచేశాడు. మా ఇద్దరికీ



ఉద్యోగాలు లేక ఖాళీగా ఉంటున్నాం. మేం నలుగురు సంతానం. మాతండ్రి కేవలం రెండెకరాల చిన్న రైతు. వ్యవసాయం గిట్టుబాటుగా లేదు. చిన్నచిన్న పనులు చేస్తూ తండ్రికి చేదోడువాదోడుగా ఉంటున్నాం. మాకు ఉద్యోగాలు వచ్చి కష్టాలు తీరాలంటే చంద్రబాబు లాంటి విజనరీ మళ్లీ ముఖ్యమంత్రి కావాలి.

ఓడ యల్లయ్య, పుట్టపాలెం: నాకు ప్రభుత్వం ఇల్లు మంజూరు చేసి మూడు విడతలుగా 1.8లక్షలు ఇచ్చింది. అయితే నేను ఇల్లు కట్టుకోవడానికి రూ.7లక్షలైంది. బయట 5లక్షలు అప్పుచేసి అతికష్టమ్మీద ఇల్లు



కట్టుకున్నాను. ఇంటికి కరెంటు కనెక్షన్ ఇవ్వడానికి మూడు పోల్స్ వేయాల్సి ఉంది. రూ.75వేల ఇస్తే పోల్స్ వేసి కనెక్షన్ ఇస్తామని అంటున్నారు. దీంతో నేను పక్కింటి వాళ్లను బతిమాలి కరెంటు తీసుకుంటున్నా. ఇప్పటికే రూ.5లక్షల అప్పుల పాలైన నేను మరో రూ.75వేలు ఎక్కడినుంచి తేవాలి?





# అభివృద్ధి నమూనా చూపిన చంద్రబాబు

(మొదటిపేజి తరువాయి)

మిగిలింది. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించి వాస్తవ పరిస్థితిని లోకేష్ మీడియా ముఖంగా వివరించారు. యువగళం పాదయాత్రలో వున్న లోకేష్ సోమవారం పీలేరు నియోజకవర్గం వేపుల బయలు విడిదికేంద్రం వద్ద మీడియా సమావేశంలో మాట్లాడారు. సమావేశంలో టీడిపి నాయకులు ఎన్ అమర్నాథ రెడ్డి, నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి, చల్లా రామచంద్రా రెడ్డి, ధూళిపాళ్ళ నరేంద్ర, ఎమ్మెల్సీ దీపక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. టీడిపి హయాంలో జిల్లాల వారీగా ఏర్పాటైన పరిశ్రమలు, మీడియా ప్రశ్నలకు లోకేష్ ఇచ్చిన సమాధానాలు ఈ క్రింది విధంగా వున్నాయి.

**జిల్లాల వారీగా ఏర్పాటైన పరిశ్రమల వివరాలు**

**అనంతపురం :** కియా, బర్జర్ పెయింట్స్, జాకీ పరిశ్రమలు

**కడప:** వెల్ స్పన్ కంపెనీ

**చిత్తూరు:** టీసీఎల్, ఫాక్స్ కాన్, సెల్ కాన్, మైక్రోమ్యాక్స్, ఫాక్స్ కాన్, డిక్సన్

**కర్నూలు:** సిమెంట్ కంపెనీలు, సోలార్ ఉత్పత్తి కేంద్రాలు

**నెల్లూరు:** హీరోమోటార్స్, అపోలో టైర్స్, సుజల వంటి వందలాది పరిశ్రమలు

**ప్రకాశం:** ఏషియన్ పేపర్ మిల్స్

**గుంటూరు, కృష్ణా:** అశోక్ లైల్యాండ్, కేసీపీ, హెచ్.సీ.ఎల్

**ఉభయగోదావరిల:** ఫిషరీస్ పరిశ్రమలు, ఫార్మా కంపెనీలు

**విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలు:** ఐటీ పరిశ్రమలు, అదానీ డేటా సెంటర్ తో ఒప్పందం, లూలూ, ఫ్రాంక్లిన్ టెంపుల్టన్, కాంజియెంట్, ఏషియన్ పెయింట్స్ వంటి పెద్ద కంపెనీలు

**ఉద్యోగనియామకాలు**

టీడీపీ హయాంలో ప్రైవేటు రంగంలో రాయలసీమకు 31శాతం ఉద్యోగాలు, ఉత్తరాంధ్రకు 23శాతం ఉద్యోగాలు వచ్చాయని వైసీపీ ప్రభుత్వం అసెంబ్లీ వేదికగా సమాధానమ ఇచ్చింది. చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు తెలంగాణ కంటే ఏపీకి అధికంగా రూ.19.500కోట్ల ఎఫ్.డీ.ఐ వచ్చింది. మరోప్రక్క 3.5శాతానికి నిరుద్యోగ తగ్గింది. 2019-2023 వరకు వైసీపీ ప్రభుత్వం నిద్రపోయింది. పెద్ద ఎత్తున పీపీఏలు రద్దు చేసి అనేక పరిశ్రమలను ఏపీ నుండి తరిమేసింది. పలు పరిశ్రమలు అధికార పార్టీ నాయకుల బెదిరింపులు, వేధింపులు తట్టుకోలేక పక్క రాష్ట్రాలకు పారిపోయాయి. పీపీఏలు రద్దు చేయవద్దని కేంద్రం కూడా ఏపీకి లేఖ రాసింది. దీనివల్ల దేశం పరువు కూడా పోతుందని కేంద్రం ఏపీ ప్రభుత్వానికి సూచిస్తే జగన్ రెడ్డి పట్టించుకోలేదు అని లోకేష్ వివరించారు.

**ఎపికి మాత్రం వచ్చేది లేదు**

దేశంలోని అన్ని రాష్ట్రాల్లో పెట్టుబడులు పెడతాం. ఏపీలో మాత్రం పెట్టబడులు పెట్టబోమని లూలూ సంస్థ బహిరంగంగా ప్రకటించింది. ఈ కంపెనీని ఏపీ నుండి తరిమేయకపోతే మన రాష్ట్రంలో రూ.2వేల కోట్లు పెట్టబడులు పెట్టేది. 20వేల మందికి ఉద్యోగాలు వచ్చేవి. వేదాంత గ్రూపు కూడా చాలా స్పష్టంగా ఏపీలో ఎవరూ పెట్టుబడులు పెట్టరని చెప్పింది. జగన్ పాలసీలు మొత్తం మార్చేస్తున్నారని చెప్పింది. జగన్ రెడ్డి సీఎం అయ్యాక ఫ్రాంక్లిన్ టెంపుల్టన్, లూలూ, హెచ్‌సీటెక్, అమర్ రాజా, మెగాసీడ్ పార్క్, జాకీ, ఏషియన్ పేపర్ పల్ప్ కంపెనీలు పారిపోయాయి. ఏపీలో పెట్టుబడులు పెట్టిన రాష్ట్రాలు ఏపీలో విస్తరించడం లేదు. ఫాక్స్ కాన్ కంపెనీ తెలంగాణలో, కర్నాటకలో తమ వ్యాపారాన్ని విస్తరించింది. ఒక్కో రాష్ట్రంలో లక్ష ఉద్యోగాలు ఇస్తోంది. అమర్ రాజా కంపెనీ కూడా తెలంగాణకు వెళ్లిపోయింది. దీనివల్ల ఏపీ యువత 20వేల ఉద్యోగాలు కోల్పోయారు. ఏపీ ఎఫ్ డీ ఐ లో 14వ స్థానంలో ఉంది. ఝార?ండ్ కంటే మనం వెనుకబడి ఉన్నాం. నిరుద్యోగ సమస్య మూడు రెట్లు పెరిగి 13.5శాతానికి పెరిగింది. గంజాయి సరఫరాలో మాత్రం ఏపీ మొదటి స్థానంలో ఉంది. ఏపీలో ఉద్యోగాలు నిల్.. గంజాయి ఫుల్..అని లోకేష్ విమర్శించారు.

**ఫేక్ సమ్మిట్**

గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ కేవలం లోకల్ ఫేక్ సమ్మిట్ మాత్రమే. ఏ ప్రభుత్వం అయినా ఒప్పందాలు జరిగినప్పుడు వాటిని బహిరంగంగా అధికారికంగా ప్రకటించటం ఆనవాయితీ. టిడిపి హయాంలో అలాగే జరిగింది. అయితే ప్రస్తుతం వైసీపీ ప్రభుత్వం ఒప్పందాల పుస్తకాలు, సంతకాలు చూపించడం లేదు. కాగితాలు లేని ఎంఓయూ లు మార్చుకున్నారు. 378 ఎంఓయూలు జరిగితే 70కంపెనీల పేర్లు మాత్రమే బయటపెట్టారు. చంద్రబాబు పాలనలో ఆన్ లైన్ వెబ్ సైట్ లో పూర్తి వివరాలు దానిలో చూపించేవాళ్లం. ఇండోసోల్ అనే కంపెనీ డైరెక్టర్లు అందరూ పులివెందులకు చెందిన వారు. 2022లో కంపెనీగా వచ్చింది. మూలధన పెట్టుబడి లక్ష మాత్రమే. ఇటువంటి కంపెనీ రూ.76వేల కోట్ల పెట్టబడులు పెడతామని చెప్పింది. ఎలా నమ్మాలి?

ఈ కంపెనీకి 25వేల ఎకరాల భూమిని కర్నూలు, కడప, కృష్ణాలో జగన్ రెడ్డి కట్టబెడుతున్నాడు. ఏబీసీ అనే మరో కంపెనీకి 120కోట్ల టర్నోవర్, దీనిలో కేవలం 250మంది మాత్రమే ఉద్యోగం. రూ.1.20లక్షల కోట్ల పెట్టుబడులు అంటూ ఒప్పందాలు అయ్యాయంటే ఎలా నమ్మాలి? సోలార్ ఎనర్జీ 71శాతం ఉంటుంది. దీనికి రూ.9,57,139కోట్లు. మెగావాట్ కు రూ.4.5కోట్ల నుండి 5 కోట్లు మాత్రమే ఖర్చు అవుతుంది. 2లక్షల మెగావాట్లకు 10లక్షల ఎకరాలు కావాలి. 2022 జూన్ లెక్కల ప్రకారం భారతదేశంలో అత్యధిక విద్యుత్ వాడకం 2.5లక్షల మెగావాట్లు మాత్రమే. ఏపీలో అత్యధిక విద్యుత్ వాడకం 11.448 మెగావాట్లు మాత్రమే. కానీ దీనికి 2లక్షల మెగావాట్ల ఉత్పత్తి అంటూ రాష్ట్ర ప్రజలను ప్రభుత్వం మోసం చేస్తోంది. చాలా ఆశ్చర్యంగా ఉంది. అందుకే ఇదొక లోకల్ ఫేక్ సమ్మిట్ మాత్రమే.

దావోస్ కు 12 కోట్లు ఖర్చు పెట్టి జగన్ రెడ్డి చాలా పెద్ద విమానాన్ని తెచ్చుకుని వెళ్లి ఒప్పందాలు అరబిందో, గ్రీన్ కో, అదానీ కంపెనీలతో మాత్రమే చేసుకుని వచ్చారు. ఇవే ఒప్పందాలను ఇన్వెస్టర్స్ సమ్మిట్ కు తీసుకొచ్చి పదేపదే మూడు సార్లు ఒప్పందాలను జగన్ రెడ్డి చూపించి రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నారు.

ఈ మూడు కంపెనీలు ఏపీలో కూర్చుని ఓ కాఫీ తాగుతూ ఒప్పందాలు చేసుకోవచ్చు. అరబిందో కంపెనీతో ఒప్పందానికి టీ, కాఫీ ఖర్చు కూడా ఉండదు. ఎన్ని కంపెనీలు వస్తాయని అడిగితే ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి సమాధానం దాటవేస్తున్నారు. బొత్స కూడా దాదాపు ఇదే చెప్పారు. ఇండోసోల్ కంపెనీ జగన్ రెడ్డి బినామీ కంపెనీ. ఈ కంపెనీ పేరుతో 25వేల ఎకరాలు దోచుకుంటున్నాడు. చంద్రబాబునాయుడు పెట్టుబడులకు ఒక బ్రాండ్. కియా, ఫాక్స్ కాన్ వంటి పెద్ద కంపెనీలు వచ్చాయి.

కియా పరిశ్రమ ఏపీలోని నాయకులకు జే ట్యాక్స్ లు కట్టలేక తమిళనాడుకు వెళ్లిపోయింది. జగన్ రెడ్డి నిర్వహించిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ కేవలం లోకల్ ఫేక్ సమ్మిట్ మాత్రమే. ఈ సమ్మిట్ పేరుతో ప్రజా ధనాన్ని, భూములను దోచుకునే ప్రయత్నమే. ఈ సమ్మిట్ వల్ల ఏపీకి ఒరిగేది ఏమీ లేదు. ఇది కేవలం ప్రజల కళ్ళు కప్పడం కోసమేనని తెలుస్తోంది. ప్రభుత్వం కూడా ఎక్కడా నమ్మకంగా కంపెనీల పెట్టుబడులపై సమాధానం చెప్పడం లేదు. కంపెనీ పేర్లు కూడా ప్రభుత్వం బయటపెట్టడం లేదు. జగన్ రెడ్డి ఫేస్ వ్యాల్యూ జీరో. జగన్ అంటే జైలు గుర్తు వస్తుంది. అతన్ని చూసి ఏపీ నుండి పరిశ్రమలు, కంపెనీలు పారిపోతున్నాయి. వచ్చే సమస్యే లేదు. అని లోకేష్ వివరించారు.

**మీడియా ప్రశ్నలు - లోకేష్ సమాధానాలు**

**ప్రశ్న:** మీరు ఇది ఫేక్ సమ్మిట్ అంటున్నారు. నిజమేనా? జగన్ రెడ్డి 25వేల ఎకరాలు దోచేస్తున్నారని అంటున్నారు. మీ వద్ద ఆధారాలున్నాయా?

**లోకేష్:** ఖచ్చితంగా ఇది లోకల్ ఫేక్ సమ్మిట్ మాత్రమే. ఇండోసోల్ కంపెనీ జగన్ బినామీలది. వాళ్లను అడ్డుపెట్టి భూములు దోచేసేందుకు పెద్దకుట్ర జరుగుతోంది.

**ప్రశ్న:** పెట్టుబడులు పెట్టాక ఎన్ని సంవత్సరాలకు కంపెనీ ప్రారంభం అవుతుంది? ఉద్యోగాలు ఎప్పుడు వస్తాయి?

**లోకేష్:** కంపెనీలే ఫేక్ అంటే. ఇక ఉపాధి అవకాశాలు ఎందుకు వస్తాయి. వాళ్లు పెట్టుబడులు పెట్టేది లేదు. ఉద్యోగాలు వచ్చేదీ లేదు. ఇది కేవలం లోకల్ ఫేక్ సమ్మిట్ మాత్రమే. నిరుద్యోగులకు ఈ సమ్మిట్ వల్ల ఒక్క ఉద్యోగం కూడా వచ్చే అవకాశం కనిపించడం లేదు. కడప స్టీల్ ఫ్యాక్టరీకి ఇప్పటికే జగన్ రెడ్డి పలుమార్లు శంకుస్థాపనలు చేశారు. పనులు ప్రారంభం కాలేదు. ఇంక ఉపాధి అవకాశాలు ఎలా వస్తాయి?

**ప్రశ్న:** సరస్వతీ సిమెంట్స్ పేరుతో ప్రభుత్వం భూములు తీసుకుంది. నేటికీ పరిశ్రమ రాలేదు. అసలు కంపెనీ ప్రారంభం అవుతుందా?

**లోకేష్:** వైసీపీ అధికారంలోకి వచ్చాక బాగుపడింది కేవలం జగన్ రెడ్డి పరిశ్రమలే. ఈ మూడున్నరేళ్లలో భారతీ సిమెంట్స్ కు రూ.850కోట్లు లాభాలు వచ్చాయి. మిగతా కంపెనీలన్నీ నష్టాల్లో కూరుకుపోయాయి. కొన్ని పక్క రాష్ట్రాలకు పారిపోయాయి.

**ప్రశ్న:** వైసీపీ 175సీట్లు వస్తాయని అంటున్నారు. అవకాశం ఉందా? మీరు నమ్ముతున్నారా?

**లోకేష్:** 175సీట్లు వస్తాయంటే జగన్ పరదాలు కట్టుకుని ఎందుకు దాక్కుని తిరుగుతున్నాడు. తాడేపల్లి ప్యాలెస్ లో కూర్చుని బటన్ నొక్కడం ఎందుకు? జీఓ 1 ఎందుకు తెచ్చారు? పీలేరులో నిన్న నాపై దాడికి ఎందుకు ప్రయత్నించారు. 175కు 175సీట్లు వాళ్లకు ఎందుకు రావాలి? నిరుద్యోగశాతం పెంచినందుకా? నిత్యావసరాల ధరలు పెంచినందుకా? పెట్రోల్, డీజిల్ ధరలు పెంచినందుకా? ఇంటిపన్ను, చెత్తపన్ను వేస్తున్నందుకా? దళితులు, మైనారిటీలపై దాడులు పెరిగినందుకా? ఎందుకు 175గెలుస్తారు?

**ప్రశ్న:** టీడీపీ, జనసేన 175 నియోజకవర్గాల్లో ఎందుకు ఒంటరిగా పోటీ చేయడం లేదు? అని వైసీపీ ప్రశ్నిస్తోంది. మీరు ఏమంటారు?

**లోకేష్:** జగన్ రెడ్డికి అంత భయం ఎందుకు? టీడీపీ, జనసేన కలిసి పోటీచేస్తాయని మేం ఎక్కడైనా చెప్పామా? వాళ్లు మేం ఎక్కడ పోటీచేయాలో నిర్ణయిస్తే మేం పోటీ చేయాలా? ఎన్నికల సమయంలో అప్పటి పరిస్థితులకు అనుగుణంగా మా రాజకీయ వ్యూహాన్ని అమలు చేస్తాం. టీడీపీ, జనసేన మైత్రిని చూసి జగన్ రెడ్డి ఎందుకు భయపడుతున్నాడు?

**ప్రశ్న:** వైసీపీ ఫేక్ సమ్మిట్ పెట్టిందని అంటున్నారు. మీరు అధికారంలోకి వచ్చాక పరిశ్రమలు వస్తాయా?

**లోకేష్:** మా పనితనాన్ని మేం రాష్ట్ర మ్యాప్ వేసి చూపించాం. మేం తెచ్చిన పరిశ్రమలు, ఇచ్చిన ఉద్యోగాలపై అసెంబ్లీలో వైసీపీ ప్రభుత్వమే సమాధానం ఇచ్చింది. ఆ విధంగా వాళ్లు ధైర్యంగా చెప్పగలరా?

**ప్రశ్న:** వైసీపీ అధికారంలోకి వచ్చాక ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ద్వారా సంవత్సరానికి లక్ష ఆదాయం వస్తుంది. టీడీపీ కావాలనే దుష్ప్రచారం చేస్తోందని ప్రభుత్వం అంటోంది. మీరు ఎలా చూస్తారు?

**లోకేష్:** 100సంక్షేమాలు కట్ చేసిన ప్రభుత్వం జగన్ రెడ్డిది. దానిపై చర్చకు నేను సిద్ధం. జగన్ రెడ్డి నాతో చర్చకు సిద్ధమా?

**ప్రశ్న:** ఉపముఖ్యమంత్రి నారాయణస్వామిపై భూ దోపిడీపై మీరు చేసిన ఆరోపణలపై చర్చకు సిద్ధమని నారాయణస్వామి అంటున్నారు. మీరు సిద్ధమా?

**లోకేష్:** నేను సిద్ధం రమ్మని చెప్పండి.

**ప్రశ్న:** మీ నెలరోజుల పాదయాత్రలో మీరు గమనించిన ముఖ్య విషయాలు ఏంటి?

**లోకేష్:** ధరల పెరుగుదల, నిరుద్యోగం, గంజాయి.

**ప్రశ్న:** సీపీఎస్ రద్దుపై జగన్ మాటతప్పారు. మీరు అధికారంలోకి వచ్చాక ఏం చేస్తారు?

**లోకేష్:** సీపీఎస్ రద్దుకు సంబంధించిన దానికి బాబుగారు ప్రత్యామ్నాయం చూపించారు. వాళ్లతో కూర్చుని చర్చించి వాళ్లకు అనుకూలంగా ఉండేలా చర్యలు తీసుకుంటాం.

**ప్రశ్న:** మీరు అధికారంలోకి వస్తే డీకేటీ భూములను రెగ్యులర్ చేస్తారా?

**లోకేష్:** కర్నాటకలో అమలవుతున్న చట్టాన్ని అధ్యయనం చేసి, ఏపీలోనూ దాన్ని అమలు చేస్తాం.

**ప్రశ్న:** మీరు అధికారంలోకి వచ్చాక సంక్షేమ పథకాలు రద్దు చేస్తారా?

**లోకేష్:** చంద్రబాబు పాలనలో గత ప్రభుత్వం ఇచ్చిన పథకాలు దేన్నీ రద్దు చేయలేదు. ఆరోగ్యశ్రీని రాజశేఖర్ రెడ్డి ప్రారంభించారు. మేం దాన్ని కొనసాగించాం. జగన్ రెడ్డి మేం అమలు చేసిన పథకాలను పూర్తిగా రద్దు చేశాడు. చంద్రాబు పెన్షన్ ను రూ.200 నుండి రూ.2,000లకు పెంచారు. అంటే ఏకంగా రూ.1,800 పెంచారు. జగన్ రెడ్డి సుమారు నాలుగేళ్లలో కేవలం రూ.750 పెంచారు.

మిగితా ....III

## ఉత్తుత్తి ఒప్పందాలు - యువత చెవిలో పువ్వులు - ఇది ఎన్నికల స్టంట్
## షెల్ కంపెనీలు - ఫేక్ ఇన్ వాయిస్‌ల మాయాజాలాలకు బ్రాండ్ అంబాసిడర్ జలగన్న

| | కంపెనీ | ప్రస్తుత ఆర్థిక పరిస్థితి | MOU స్థితి |
|---|---|---|---|
| 1 | NTPC | రూ.20,000 కోట్లు -16 వేల మంది ఉద్యోగులు | రూ.2,35,000 కోట్లు - 77 వేల ఉద్యోగాలు |
| 2 | ABC Ltd. | రూ.150 కోట్లు | రూ.1,20,000 కోట్లు - 7 వేల ఉద్యోగాలు |
| 3 | Renew Power | రూ.14,000 కోట్లు - 1,380 ఉద్యోగులు | రూ.97,500 కోట్లు -16,550 ఉద్యోగాలు |
| 4 | Indosol (పులివెందుల వారిది - జగన్ బినామీ )" | రూ.123 కోట్లు | రూ.76,033 కోట్లు -13,200 ఉద్యోగాలు |
| 5 | ACME | | రూ.68,976 కోట్లు - 3,900 ఉద్యోగాలు |
| 6 | TEPSAL | రూ.100 కోట్లు | రూ.65,000 కోట్లు - 5,500 ఉద్యోగాలు |
| 7 | JSW | రూ.63,500 కోట్లు - 13,000 ఉద్యోగులు | రూ.50,632 కోట్లు - 9,500 ఉద్యోగాలు |
| 8 | Hunch Ventures & Investments | రూ.50 కోట్లు | రూ.50,000 కోట్లు -20,000 ఉద్యోగాలు |
| 9 | AVADA Group | రూ.1,249 కోట్లు | రూ.50,000 కోట్లు - 7,300 ఉద్యోగాలు |
| 10 | GREEN Co. | రూ.1,731 కోట్లు - 2,600 ఉద్యోగులు | రూ.47,000 కోట్లు -10,000 ఉద్యోగాలు |
| 11 | షిర్డిసాయి విశ్వేశ్వరరెడ్డి / అవినాష్ రెడ్డి బినామీ | "రూ.1,340 కోట్లు 1,000 మంది ఉద్యోగులు" | రూ.8,855 కోట్లు - 5,750 ఉద్యోగాలు |
| 12 | సెరాంటికా | రూ.1,350 కోట్లు | రూ.8,000 కోట్లు |
| 13 | O2 (6 నెలల క్రిందట ఏర్పడింది) | | రూ.10,000 కోట్లు |
| 14 | వర్షిణి | రూ.1.10 కోట్లు | రూ.4,500 కోట్లు |
| 15 | S Developers | రూ.150 కోట్లు | రూ.15,000 కోట్లు |

- చంద్రన్న తెచ్చిన రూ.16 లక్షల కోట్ల పెట్టుబడులతో 32 లక్షల ఉద్యోగాలు కల్పించే పరిశ్రమలు తరిమేశారు.
- జలగన్న 13 లక్షల కోట్ల పెట్టుబడులు - 6 లక్షల ఉద్యోగాలు అంటూ ఫేక్ MOU లు చేశారు.
- 13 లక్షల కోట్ల MOUల్లో విద్యుత్ రంగానిదే 9.57 లక్షల కోట్లు.. అంటే 73 శాతం..
- గ్రీన్ ఎనర్జీ పేరుతో 10 లక్షల ఎకరాలు కబ్జాకు స్కెచ్. రైతులు, అసైన్ మెంట్ భూములున్నవారికి ప్రమాదం..
- గ్రీన్ ఎనర్జీ MOU లు అమలైతే విద్యుత్ ఛార్జీలు చెల్లించాలంటే ఇల్లు అమ్ముకోవాల్సిందే. ఇప్పటికే విద్యుత్ ఛార్జీల భారాలు రూ.55 వేల కోట్లు మోపిన జలగన్న.
- 2.30 లక్షల ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి.

(II తరువాయి)

**ప్రశ్న:** సచివాలయ ఉద్యోగులను మీరు వచ్చాక తొలగిస్తారా? కొనసాగిస్తారా?

**లోకేష్:** జగన్ రెడ్డిలా అబద్దాలు చెప్పడం మాకు రాదు. బాబాయ్ ని చంపి ఆ నేరాన్ని మాపై నెట్టేశారు. మేం అధికారంలోకి వచ్చాక సచివాలయ ఉద్యోగులను కొనసాగిస్తాం.

**ప్రశ్న:** సర్పంచ్ గా కూడా గెలవని వ్యక్తి పాదయాత్ర చేస్తుంటే ప్రజలు ఎలా సహకరిస్తారు? ఇది టీడీపీకి శవయాత్ర అంటూ అధికార పార్టీ నాయకులు విమర్శలు చేస్తున్నారు. దానికి మీరు ఏమంటారు?

**లోకేష్:** టీడీపీ ఓడిపోతున్న నియోజకవర్గాన్ని టీడీపీ కంచుకోటలా మార్చేందుకు నేను మంగళగిరిని

## అభివృద్ధి నమూనా చూపిన చంద్రబాబు

ఎంచుకున్నా. జగన్ రెడ్డిలా కుటుంబం ఓట్లు ఉన్న చోట పోటీ చేయలేదు. జగన్ రెడ్డికి దమ్ముంటే వైసీపీ గెలవని ప్రాంతంలో పోటీ చేసి గెలవమనండి చూద్దాం. నేను ఛాలెంజ్ విసురుతున్నా

**ప్రశ్న:** వైసీపీలో సీట్లపై స్పష్టత ఉంది. మీ పార్టీలో ఆ స్పష్టత కరువైంది. దీనికి మీ సమాధానం?

**లోకేష్:** వైసీపీలోనే సీట్లపై ఎటువంటి స్పష్టత లేదు. మేం చాలా స్పష్టంగా ఉన్నాం. వైసీపీకి నెల్లూరులో పరిస్థితులను మనం చూశాం. భవిష్యత్తులోనూ మనం ఇంకా చూస్తాం.

**ప్రశ్న:** రాజధాని విషయంలో ప్రజలకు ఎటువంటి స్పష్టత లేదు. రాష్ట్రం పరిస్థితి ఏంటి?

**లోకేష్:** రాజధానిపై కేంద్రం ఒకమాట, రాష్ట్రం ఒక మాట చెబుతోంది. మూడు రాజధానులు అని చెప్పిన సీఎం ఎక్కడా ఒక ఇటుక కూడా పెట్టలేదు. విశాఖే రాజధాని అంటున్నారు. అక్కడ ఒక్క పరిశ్రమ పెట్టలేదు. ఇదంతా జగన్ రెడ్డి చేస్తున్న టైమ్ వేస్ట్ కార్యక్రమం. బుద్ధి ఉన్నవాడు ఎవడైనా ఆఫ్రికాను ఆదర్శంగా తీసుకుంటారా? అమెరికా లాంటి దేశాలను ఆదర్శంగా తీసుకోవాలి. ఆఫ్రికాలో 30శాతం నిరుద్యోగం ఉంది. ఏపీని కూడా జగన్ రెడ్డి అదే మార్గంలో తీసుకెళుతున్నాడు.

# పెద్దిరెడ్డి ఇలాకాలో వైసీపీకి భారీ గండి



(మొదటిపేజి తరువాయి)

సర్పంచ్ ఆర్ ప్రతాపరెడ్డి సోమవారం లోకేష్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆ నియోజకవర్గ ప్రముఖులు మహాల్ మాజీ సర్పంచ్ వై సతీష్ రెడ్డి, ఏనుగొండపాలెం మాజీ ఎంపీటీసీ ఏ శ్రీనివాసులునాయుడు తో పాటు పలువురు ముస్లిం నాయకులు పెద్ద సంఖ్యలో టిడిపిలో చేరటం విశేషం. నియోజకవర్గంలోని వైసీపీ కి చెందిన దాదాపు 15వందల కుటుంబాలు టిడిపి తీర్థం పుచ్చుకోవటం సంచలనం కలిగించింది. వారి చేరిక పట్ల లోకేష్ హర్షం వ్యక్తం చేశారు. వారి చేరికను నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి మనస్ఫూర్తిగా స్వాగతించారు. ప్రతాప్ రెడ్డి సైతం అదే ధోరణిలో "నేనూ నల్లారి కిషోర్ అన్న కలిశాం. ఇక వార్ వన్ సైడే" అంటూ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జరిగిన భారీ సభలో లోకేష్ ప్రసంగిస్తూ పీలేరు ప్రజలు తనపై చూపుతున్న ప్రేమను ఎన్నడూ మరువనన్నారు. రాష్ట్ర చరిత్రలోనే వంద సంక్షేమ పథకాలు రద్దు చేసిన ఏకైక వ్యక్తి జగన్ అని చెప్పారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎవరైనా మాట్లాడినా, పోస్ట్ లు పెట్టినా వాలిపై కేసులు పెడుతున్నారన్నారు. 2019 వరకు తనపై ఒక్క కేసూ లేదని. జగన్ వచ్చాక 20 కేసులు పెట్టారని, అయినా వెనుకంజ వేసేది లేదని స్పష్టం చేశారు. తన పాదయాత్రలో వేల సంఖ్యలో పోలీసులు కనిపిస్తున్నారని, తాను టెర్రరిస్ట్ ని కాదని, వారియర్ ని అని పేర్కొన్నారు. యువత సమస్యలపై పోరాడేందుకు వచ్చిన తనను అడ్డుకునేందుకు జీవో నంబరు 1 తీసుకువచ్చి తన వాహనం, మైకు చివరకు స్టూలు సైతం లాక్కునే స్థితికి వచ్చారన్నారు. తన గొంతును ఏవిధంగా నొక్కాలో తాడేపల్లి ప్యాలెస్ లోనే స్కెచ్ వేసి పోలీసుల ద్వారా అమలుపరుస్తున్నారన్నారు.

**రెడ్డి సామాజిక వర్గమూ బాధితులే**

జగన్ రెడ్డి సిఎం అయిన తర్వాత రెడ్డి సామాజిక వర్గం కూడా బాధితులుగానే వున్నారని లోకేష్ తెలిపారు. జగన్ రెడ్డి చేతిలో ప్రతి వర్గమూ బాధితులేనన్నారు. వైసీపీలో తాను ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నట్టు ప్రతాపరెడ్డి అన్న చెప్పారని పేర్కొన్నారు. వివిధ రకాల హామీలతో మహిళలు, యువత, రైతులు, ఉద్యోగులు అందరినీ జగన్ మోసం చేశారని ధ్వజమెత్తారు. నిత్యవసరాలు, పెట్రోలు, డీజీలు ధరలు పెంచి సామాన్యులు, మధ్యతరగతి ప్రజానీకం పై విపరీతమైన భారం మోపారని ఆవేదన వ్యక్తం చేశారు. వీటన్నింటికి ముగింపు పలకాలంటే చంద్రబాబు సిఎం కావటం ఒక్కటే మార్గమన్నారు. నియోజకవర్గం కు ఏం ఒరగబెట్టారని పెద్దిరెడ్డి, చింతల బావమరిది, మిథున్ రెడ్డి భారీ ఫ్లెక్సీలు పెట్టుకుంటున్నారని ప్రశ్నించారు. 2024 ఎన్నికలలో మళ్ళీ కోడికత్తి కమల్హాసన్ కొత్త స్క్రిప్ట్ తో మీముందుకు వస్తాడని, ఆయన మాటలు ఎవరూ నమ్మవద్దని లోకేష్ విజ్ఞప్తి చేశారు. పీలేరు ప్రజలంతా ఏకమై టిడిపి విజయానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

**అభద్రతా భావంతో వున్నారు: నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి**

పీలేరు నియోజకవర్గంలో వైసీపీ కి మద్దతు పలికిన ప్రతి ఒక్కరూ అభద్రతా భావంతో వున్నారని ఆ నియోజకవర్గ ఇంచార్జ్ నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. వైసీపీ కి ఎంతో సేవ చేస్తున్న ప్రతాప్ రెడ్డి, ఉదయ్ కుమార్ రెడ్డి వంటి వారిని మంత్రి, ఎంపీ, ఎంఎల్ఏ చాలా అవమానించారని, వారి ఆత్మగౌరవం దెబ్బతీసారన్నారు. వారంతా టిడిపి లో చేరటం చాలా సంతోషమని ఆయన పేర్కొన్నారు. వారి చేరికతో పార్టీ మరింత బలోపేతం అయిందన్నారు. పార్టీ లో చేరిన వారందరికి టిడిపి అండగా వుంటుందని చెప్పారు.

**జగన్‌ను చూసి కాదు, నన్ను చూసి ఒట్లేశారు: ప్రతాప్ రెడ్డి**

"2019 ఎన్నికలలో కలికిరి పంచాయతీలో ఏ ఒక్కరూ వైసీపీని, జగన్ రెడ్డి చూసి ఒట్లేయలేదు, నన్ను చూసి ఓట్లు వేశారు"అని వైసీపీ ని వీడి టిడిపిలో చేరిన కలికిరి సర్పంచ్ ప్రతాప్ రెడ్డి వెల్లడించారు. నేనూ, నల్లారి కిషోర్ అన్న కలిశాం, ఇక వార్ వన్ సైడే. అని అన్నారు.

పీలేరు నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో తిరుగుతా, వైసీపీ అక్రమాలు ఎండగడతా అని తెలిపారు. పీలేరు లో టిడిపి జండా ఎగురవేసి చంద్రన్నకు కానుకగా ఇస్తామని ప్రకటించారు. పీలేరు నియోజకవర్గంలో కిషోర్ అన్నను బంపర్ మెజారిటీ తో గెలిపిస్తామని వెల్లడించారు. వైసీపీ లో అడుగడుగునా అవమానాలే ఎదుర్కొన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తన సొంత డబ్బు రూ.5 కోట్లు వైసీపీ బలోపేతం కోసం ఖర్చు పెట్టినప్పటికి మంత్రి పెద్దిరెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డి లు ఎంతో హీనంగా చూశారు, నా ఆత్మగౌరవం పై దెబ్బ కొట్టారని చెప్పారు. తాను ఏ పదవీ ఆశించి టిడిపిలో చేరలేదని చెప్పారు.

# దమ్ముంటే కొడాలి నాని రాజీనామా చేయాలి

**పాతర్ల రమేష్, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి**



కొడాలి నానికి దమ్ముంటే ఎమ్మెల్యేకు రాజీనామా చేసి ఎన్నికలకు రావాలని, గుడివాడలో ఈసారి కొడాలి నాని కి డిపాజిట్లు కూడా దక్కవని, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్లరమేష్ అన్నారు. సోమవారం సాయంత్రం అమరావతిలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ చంద్రబాబు పేరు ఎత్తే అర్హత కొడాలి నాని లేదని, చంద్రబాబు పెట్టిన భిక్షతో నీవు గుడివాడలో ఎమ్మెల్యే అని మరిచిపోయావని ఆయన గుర్తు చేశారు. చంద్రబాబు లోకేష్ లపై ఉన్న కొడాలి నాని చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం. పోలవరం ప్రాజెక్టుపై పనులపై ప్రజలకు వైసీపీ ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. పోలవరంలో వేగంగా జరుగుతున్న పోలవరం ప్రాజెక్టు పనులు అర్ధాంతరంగా ఎందుకు ఆగిపోయాయని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా, ఉండగా పోలవరం ప్రాజెక్టులో పనులు 72% పూర్తి చేస్తే, వైసీపీ అధికారంలోకి వచ్చాక అధికారులను కాంట్రాక్టర్లను బెదిరించి, ఆ పనులను ఆపివేశారని ఆయన విమర్శించారు.. ఎమ్మెల్సీఎన్నికల్లో వైసీపీకి చుక్కెదురు. రాష్ట్రంలో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ నేతలు ఎన్ని అక్రమాలు చేసినా తెలుగుదేశం అభ్యర్థులే విజయం సాధిస్తారని, పాతర్ల రమేష్ జోష్యం చెప్పారు. ఉపాధ్యాయులు పట్టభద్రులు జగన్ పాలనపై విసిగిపోయే ఆగ్రహంతో ఉన్నారని ఎమ్మెల్సీ ఎన్నికల్లో జగన్ ప్రభుత్వానికి ఉపాధ్యాయులు పట్టభద్రులు జగన్ ప్రభుత్వానికి చుక్కలు చూపిస్తారని ఆయన తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో దొంగ ఓటర్ల తో గెలవాలని వైసిపి ప్రయత్నిస్తున్నారని, ఆయన విమర్శించారు. లోకేష్ యువగళం పాదయాత్ర అంటే భయమెందుకు ? లోకేష్ యువగళం పాదయాత్ర కు ప్రజల నుంచి వస్తున్న స్పందన చూసి వైసిపికి భయం పట్టుకుందని.పాతర్ల రమేష్ ఆయన అన్నారు. లోకేష్ యువగళం పాదయాత్రకు ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించినా లోకేష్ పాదయాత్ర విజయవంతంగా నాలుగు వేల కిలోమీటర్లు కొనసాగిస్తారని, ఎక్కడా చూసినా వేలాదిమంది ప్రజలు లోకేష్ పాదయాత్రకు ఎదురు వస్తూ స్వాగతం యపలుకుతున్నారని తమ సమస్యలను, లోకేష్ దృష్టికి తీసుకెళుతున్నారని ఆయన తెలిపారు.

# ప్రత్యేక చట్టంతో బీసీల రక్షణ

**నారా లోకేష్ హామీ**

- జగన్ హయాంలో సామాజిక అన్యాయం
- వాల్మీకులు, వడ్డెరలను ఎస్టీలలో చేర్చేందుకు పోరాడుతున్నాం
- పారిశ్రామిక క్లస్టర్ లలో బీసీలకు రిజర్వేషన్
- బీసీ సామాజికవర్గ ప్రతినిధులతో లోకేష్ ముఖాముఖి

టిడిపి అధికారంలోకి రాగానే బీసీ రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకువస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. జగన్ ప్రభుత్వంలో బీసీలపై ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టి, దాడులు చేస్తున్నారని ఆరోపించారు. యువగళం పాదయాత్రలో భాగంగా పీలేరు నియోజకవర్గం వేపులబైలు లో సోమవారం బీసీ సామాజికవర్గ ప్రతినిధులతో లోకేష్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతో జగన్ పాలనలో బీసీలకు బాధలే మిగిలియన్నారు. స్థానిక సంస్థలలో బీసీలకు టిడిపి ఇచ్చిన 34 శాతం రిజర్వేషన్ లను జగన్ తగ్గించారని, ఫలితంగా 16వేలమంది పదవులకు దూరమయ్యారని చెప్పారు. సామాజిక న్యాయం కాకుండా సామాజిక అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. నిధులు, అధికారాలు లేని పదవులు బీసీలకు ఇచ్చి ముఖ్యమైన పదవులన్నీ జగన్ తన సొంత సామాజిక వర్గానికి ఇచ్చారని తెలిపారు. బీసీలకోసం ఎవరేం చేశారో చర్చించేందుకు తాను సిద్ధమని ప్రకటించారు. వాల్మీకులను ఎస్టీలలో చేర్చాలని టిడిపి పోరాడి, సత్యపాల్ కమిటీ రిపోర్ట్ తయారుచేయించామని చెప్పారు. జగన్ వారిని ఎస్టీలలో చేరుస్తామని హామీ ఇచ్చి మోసగించారన్నారు. బీసీలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే బాధ్యత తాను తీసుకుంటానని లోకేష్ హామీ ఇచ్చారు. టిడిపి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పారిశ్రామిక క్లస్టర్ లలో బలహీన వర్గాలకు రిజర్వేషన్ లు కల్పిస్తామని చెప్పారు. నేతన్న నేస్తం పేరుతో చేనేత కార్మికులను మోసం చేస్తున్నారని పేర్కొన్నారు. సబ్సిడీలు ఎత్తివేశారన్నారు. ఆప్కాబ్ ని సైతం రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చారని విమర్శించారు. జగన్ రద్దు చేసిన సంక్షేమ పథకాలన్నింటిని టిడిపి అధికారంలోకి రాగానే పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు. చేనేత కార్మికులను మార్కెట్ కు అనుసంధానం చేసి వారి ఆదాయం



పెంపుదలకు చర్యలు చేపడతామన్నారు. ఆదరణ పథకాన్ని సైతం నీరుగార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. మత్స్యకారులను దెబ్బతీసే విధంగా జీవోలు తెస్తున్నారని చెప్పారు. చంద్రన్న భీమా ద్వారా ఎంతోమందిని ఆదుకున్నామని. వైఎస్సార్ భీమా ద్వారా నాలుగేళ్లలో ఒక్కరికైనా భీమా వచ్చిందా అని ఆయన ప్రశ్నించారు. టిడిపి హయాంలో వడ్డెరలకు ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించినట్లు లోకేష్ వెల్లడించారు. వడ్డెర్లను ఎస్టీలలో చేర్చే అంశంపై టిడిపి హయాంలో కమిటీవేసి, కేంద్రంతో పోరాడుతున్నట్లు తెలిపారు. టిడిపి హయాంలో వడ్డెరలకు గనులు కేటాయిస్తే వైసీపీ హయాంలో వాటిని లాక్కున్నారని ఆరోపించారు. టిడిపి అధికారంలోకి రాగానే వాటిని వడ్డెర్లకు కేటాయిస్తామని చెప్పారు.



తాడికొండ నియోజకవర్గంలోని ఫిరంగిపురం మండలం మేరికపూడిలి గ్రామంలో ఇదేం కర్మ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న తాడికొండ నియోజక వర్గం టీడీపీ ఇంఛార్జి తెనాలి శ్రావణ్ కుమార్. టీడీపీ నాయకులు. కార్యకర్తలు.



## భూమిరెడ్డిని గెలిపించండి

పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రామ్ గోపాల్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అనంతపురం నగరంలోని నీరుగంటి వీధిలో ఓటర్ల ఇంటింటికీ తిరిగి తెలుగుదేశం పార్టీ శ్రేణులు ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో నగర టీడీపీ కమిటీ అధ్యక్షుడు మారుతి కుమార్ గౌడ్, అనంతపురం జిల్లా తెలుగు దేశం పార్టి మైనార్టీ కమిటీ అధికార ప్రతినిధి పి. తూముచెర్ల బాబా ఫక్రుద్దీన్ వలి. గౌసియా, బెస్త శంకర్ , శ్రీనివాసులు, నాగరాజు,, తదితరులు పాల్గొన్నారు.



## యువగళం పాదయాత్ర పై సమీక్ష

తంబళ్లపల్లె నియోజకవర్గంలో నారా లోకేష్ పాదయాత్ర యువ గళం పాదయాత్ర 11వ తేదీన ప్రారంభం కానున్న నేపథ్యంలో.. తంబళ్లపల్లె నియోజకవర్గ ఇంచార్జి, మాజీ శాసనసభ్యులు శ్రీ శంకర్ యాదవ్ గారు ప్రత్యేక పర్యవేక్షణ బాధ్యతలను తీసుకొని పాదయాత్ర జరిగే మండలాల నాయకులతో సమావేశం ఏర్పాటు చేసారు.

# ఎమ్మెల్సీ గెలుపుతో వైసీపీ నియంతకు బుద్ధి చెప్పాలి: మాజీ మంత్రి కోండ్రు



మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఇన్చార్జి కోండ్రు మురళీమోహన్ ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా విశాఖపట్నం పోర్ట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్ నందు ఉద్యోగులను కలిసి తెలుగుదేశం పార్టీ బలపరిచిన ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ వేపాడ చిరంజీవి రావుకు మద్దతుగా మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ప్రభుత్వ ఉద్యోగులను కోరారు. వైసీపీ నాలుగేళ్ల పాలనలో ప్రజావ్యతిరేక విధానాలతో ఉత్తరాంధ్రా 30 ఏళ్లు వెనక్కి వెళ్లిందని అన్నారు.శాసనమండలిలో ఉత్తరాంధ్రా సమస్యలపై గళం వినిపించేలా ఉత్తరాంధ్ర సాధనకు చిరంజీవితో మొదలవ్వాలన్నారు. నిరుద్యోగులను నట్టేట ముంచిన వైకాపా ప్రభుత్వానికి ఈ ఎమ్మెల్సీ ఎన్నిక ఒక గుణపాటం అయ్యేవిధంగా తెదేపా బలపరిచిన అభ్యర్థిని గెలిపించాలన్నారు. పట్టభద్రులు అందరూ రాజకీయాలతో సంబంధం లేకుండా వేపాడ చిరంజీవి రావుకు మద్దతు ఇచ్చి శాసన మండలి కి పంపించాలన్నారు. రాష్ట్రంలో 1.5 కోట్లమంది యువతీ యువకులు ఈ వైసీపీ నిరంకుశత్వ పాలనలో నిరుద్యోగులు గానే మిగిలిపోయారన్నారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి ప్రతీ సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని హామీ ఇచ్చి నేడు విస్మరించి మాటతప్పి మడంతిప్పారన్నారు. తెదేపా ఎమ్మెల్సీ అభ్యర్థితో వైసీపీ పతనం మొదలవ్వాలని కోండ్రు ఆగ్రహం వ్యక్తం చేశారు,ఉత్తరాంధ్రలో 34 నియోజకవర్గంలో ప్రాతినిధ్యం వహించే తెదేపా బలపరిచిన అభ్యర్థిని అఖండ మెజారిటీ తో గెలిపించి డాక్టర్. చిరంజీవ రావును శాసన మండలికి పంపించి వైసీపీ నియంతకు బుద్ధిచెప్పాలని మాజీ మంత్రి కోండ్రు ఉద్యోగస్తులను కోరారు.

# వైవీ ఆధ్వర్యంలో ఉచిత మంచినీటి ట్యాంకర్ ప్రారంభం



మాజీ శాసనసభ్యులు వై వి ఆంజనేయులు సారథ్యంలో సత్తెనపల్లి నియోజకవర్గం ప్రజల దాహార్తి తీర్చేందుకు ఉచిత మంచినీటి ట్యాంకర్ ప్రారంభించారు. సోమవారం సాయంత్రం సత్తెనపల్లి పట్టణంలోని నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ (ఎన్టీఆర్ భవన్) కార్యాలయం వద్ద ఉచిత మంచినీటి ట్యాంకర్‌ను వై వి ఆంజనేయులు.పార్టీ శ్రేణుల సమక్షంలో లాంఛనంగా ప్రారంభించారు. ఈ సంధర్భంగా వై వి ఆంజనేయులు మాట్లాడుతూ పట్టణ మరియు పరిసర గ్రామీణ ప్రాంత ప్రజలు ఉచిత మంచినీటి ట్యాంకర్ ను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని తెలిపారు. అంతే కాకుండా అన్ని వివాహాది శుభ కార్యక్రమాలకు, గ్రామాలలో జరిగే తిరునాళ్ళ మహోత్సవాలకు ఈ ఉచిత మంచి నీటి ట్యాంకర్ సౌకర్యాన్ని ఉపయోగించుకోవాలన్నారు.ఈ మంచినీటి ట్యాంకర్ ను ఎలాంటి అవసరాల నిమిత్తమైనను సత్తెనపల్లి ఎన్టీఆర్ భవన్ ను సంప్రదించి సద్వినియోగ పరచుకోవచ్చునని తెలిపారు.కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి చౌట శ్రీనివాసరావు , జిల్లా పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ల సాంబయ్య , పార్టీ అధ్యక్షులు కటకం అమర వెంకట కృష్ణ , ఆళ్ల అమరేశ్వరావు,బత్తుల నాగేశ్వరరావు , పల్లపాటి పెద్దిరాజు, పోట్ల ఆంజనేయుల, గద్దె అప్పారావు తదితరులు పాల్గొన్నారు .



## భూమిరెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించాలి

ప్రస్తుతం జరగబోతున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమి రెడ్డి రామగోపాల రెడ్డి ని అఖండ మెజారిటీతో గెలిపిద్దాం అని శింగనమల నియోజకవర్గం శింగనమల మండల కేంద్రంలో శింగనమల నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ బండారు శ్రావణి శ్రీ గ్రాడ్యుయేట్స్ అభ్యర్థుల వద్దకు వెళ్లి తెలుగుదేశం పార్టీ బలపరచిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లలను కోరారు.

## భూమిరెడ్డిని గెలిపించండి

పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భూమి రెడ్డి రామగోపాల్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని బుక్కరాయసముద్రం గ్రామ పంచాయితీ, జన చైతన్య నగర్ కాలనీ యందు టీడీపీ శ్రేణులు ఓటర్ల ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు దేశం పార్టి మైనార్టీ కమిటీ అధికార ప్రతినిధి పి. తూముచెర్ల బాబా ఫక్రుద్దీన్ వలి, జిల్లా తెలుగు మహిళా కమిటీ కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీమతి అంచల రంగమ్మ, జిల్లా టీడీపీ నాయకులు హట్టు ఖాదర్ వలి, యువ నాయకులు పూల మాబు, చాపల మాబు, జీసీ నాయకులు దూదేకుల మహబూబ్ బాష, మహిళా నాయకులు పూల శంషాద్, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## కంచర్లను గెలిపించాలని అద్దంకిలో ప్రచారం

అద్దంకి మండలంలోని మణికేశ్వరం గ్రామంలో తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో తూర్పు రాయలసీమ ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ కంచర్ల.శ్రీకాంత్ కి మొదటి ప్రాధాన్యత ఓటును వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గ్రాడ్యుయేట్ ఓటర్ల ఇంటింటికి వెళ్లి ఓట్లను టీడీపీ నేతలు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో అద్దంకి నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షులు షేక్ కరిముల్లా, గ్రామపార్టీ అధ్యక్షులు ఈసువలి,రామాల లక్ష్మారెడ్డి,లగ్గిశెట్టి అంజయ్య, అశోక్, రఫీ, పాంటింగ్, మేకల ఆదినారాయణ, మూకిటి శివ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తరాంధ్ర

చైతన్యరథం

https://www.telugudesam.org/



జగన్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలంటే ఈ నెల 13న జరుగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడిపి అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలి. ఈ ప్రభుత్వాన్ని గద్దె దింపాలంటే ఇది సరైన అవకాశం.

\- శ్రావణ్ కుమార్, మాజీ మంత్రి

# భీమిలి నియోజకవర్గంలో ప్రచారం



భీమిలి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ కోరాడ రాజబాబు, ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ భీమిలి నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు రావి వెంకటేశ్వరరావు భిమిలి నియోజక వర్గం పరిధి ఆనందపురం మండలంలో పలు ప్రైవేట్ విద్యాసంస్థలలో ఆనందపురం మండల పార్టీ ప్రెసిడెంట్ బొద్దావు శ్రీనివాస అధ్యక్షతన ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించి మండలంలో పలు ప్రైవేట్ విద్యాసంస్థలకు వెళ్లి ఉపాధ్యాయులను సమావేశపరిచి వారి మొదటి ప్రాధాన్యత ఓటు తెలుగుదేశం పార్టీ బలపరిచిన ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ వేపాడ చిరంజీవి రావుకి ఒకటో నెంబర్ వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కరపత్రాలను అందించి విన్నవించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు విశాఖ పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ మీసాల సత్యనారాయణ ఎక్స్ ఎంపీటీసీ లోడగల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# వేపాడ చిరంజీవిరావుని గెలిపించండి : గంటా శ్రీనివాసరావు



విశాఖ నార్త్ లో ఉన్న కొన్ని కళాశాలలకు వెళ్లి ఓటర్లను కలిసి "ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవి రావుకి (1) మొదటి ప్రాధాన్యత ఓటును వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని" మాజీ మంత్రి విశాఖ ఉత్తర నియోజకవర్గ శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు కోరారు. ఈ కార్యక్రమంలో గీతం యూనివర్సిటీ అధ్యక్షులు భరత్ , ఎమ్మెల్సీ రామారావు, లాలం భవాని భాస్కర్ రావు, ఉత్తర నియోజకవర్గ ఇంఛార్జి విజయ్ బాబు, మాడుగుల నియోజక వర్గం పైలా ప్రసాదరావు,ఉత్తర నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థులను ఓడించాలి

### – టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి కె. బుచ్చి రాంప్రసాద్

నాలుగు సంవత్సరాలుగా బ్రాహ్మణులను అవమానించి అన్ని విధాల మోసం చేసిన వైసీపీ ప్రభుత్వానికి ఎమ్మెల్సీ ఎన్నికల వేదికగా ఓటు రూపంలో బుద్ధిచెప్పాలని టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి కె. బుచ్చి రాంప్రసాద్ అన్నారు. రానున్న శాసనమండలి గ్రాడ్యుయేషన్, టీచర్స్ ఎన్నికల్లో బ్రాహ్మణుల చేతుల్లో వైసీపీ ప్రభుత్వానికి ఓటమి తప్పదు. అర్చకులకు ఇళ్ల స్థలాలు, వేతనాలు పెంచుతామని మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలుచేయకుండా దేవాలయాలపై దాడులు, అర్చకులకు వేధింపులు, దేవాలయాల ఆస్తులు అన్యాక్రాంతం, అన్యమత ప్రచారంతో అడుగడుగునా వేధింపులకు గురిచేశారన్నారు. వైసీపీ రంగులకు వేల కోట్ల రూపాయలు వ్యయం చేస్తూ గోశాలల స్థలాలను కబ్జా చేయడం, గోవులకు దాణా కూడా అందించకపోవడం సిగ్గుచేటు. ధూప, దీప నైవేద్యాలకు నిధులు ఇవ్వకుండా దేవాలయాలను పాడుపెడుతున్నారు. బ్రాహ్మణ అధికారులకు కీలక పోస్టులు ఇవ్వకుండా వేధించడంతోపాటు అనేక అవమానాలకు గురిచేస్తున్న ఈ ప్రభుత్వానికి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓడించి బుద్ధిచెబుదాం అన్నారు.

# నరసన్నపేటలో ఎన్నికల ప్రచారం



ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట నియోజకవర్గంలో స్థానిక టిడిపి ఇంఛార్జ్ బొగ్గు రమణమూర్తితో కలసి టిడిపి అభ్యర్థి వేపాడ చిరంజీవిరావు ఎన్నికల ప్రచారంలో కొత్తపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పాల్గొన్నారు. .నియోజకవర్గంలోని పాఠశాల ఉపాధ్యాయుల ఇంటింటికీ వెళ్లి చిరంజీవికి మొదటి ప్రాధాన్యతగా ఓటు వేయాలని సత్యానందరావు కోరారు.

# టిడిపిలో చేరిన వెంకటనారాయణపురం వైకాపా నాయకులు

విడవలూరు మండలం రామచంద్రాపురం పంచాయితీ వెంకటనారాయణపురానికి చెందిన వైకాపా నాయకులు కార్యకర్తలు కోవూరు మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. గడచిన నాలుగేళ్ల కాలంలో రామచంద్రాపురం పంచాయితీలో ఎటువంటి అభివృద్ధి చేయలేదు కాబట్టి మత్స్యకారులకు ఈప్రభుత్వంలో జరిగిన ఉపయోగాలు ఏమి లేవు కాబట్టి తెలుగుదేశం పార్టీలో చేర్తున్నాం అని పోలంరెడ్డి దినేష్ రెడ్డి గెలుపుకోసం పనిచేస్తామని తెలిపారు. బక్తాని పురుషోత్తం,బుచ్చింగారి వెంకటేశ్వర్లు,కుమారి పకీరయ్య,ఆవుల శీనయ్య,తులిసింగారి సంజీవయ్య, ఏడుకొండలు, భక్తాని రాధాకృష్ణ,తానంగారి గోవిద్



స్వామి,కొండూరు నాగూర్,ఏకోసువ్వ, నూతనంగా తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి చెముకుల కృష్ణ చైతన్య పార్లమెంట్ మత్స్యకార ఉపాధ్యక్షుడు ఆవుల రవీంద్ర,నియోజక వర్గ మత్స్యకార అధ్యక్షుడు ఆవుల రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఎంపి రామ్మోహన్నాయుడితో బండారు భేటి

శ్రీకాకుళం ఎంపి రామ్మోహన్నాయుడితో శ్రీకాకుళంలోని కార్యాలయంలో రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు, కొత్తపేట మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు భేటీ అయ్యారు.ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ టిడిపి అభ్యర్థి వేపాడ చిరంజీవరావు ఎన్నికల ప్రచారం, వారి విజయానికి దోహదపడే పలు అంశాలపై చర్చించారు.



## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

చైతన్యరథం

https://www.telugudesam.org/

రాయి చెరువు 86 ఎకరాల విస్తీర్ణంతో ప్రభుత్వ చెరువులో అనేక సార్లు మట్టిని అక్రమంగా యదేచ్ఛగా తవ్వకాలు కొనసాగిస్తున్నారు. ప్రజల విజ్ఞప్తులతో మట్టి అక్రమ తవ్వకాలను అడ్డుకుంటామని హామీ ఇచ్చారు.

- జ్యోత్సుల నెహ్రూ, మాజీ ఎమ్మెల్యే



# ఉంగుటూరులో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం



ఉంగుటూరు మండలం వి ఎ పురం, కాకర్లమూడి గ్రామాలలో జరిగిన ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొని గ్రామంలో ఇంటి ఇంటికి తిరుగుతూ అందరి వద్ద వారి సమస్యలను తెలుసుకున్న ఏలూరు జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు.

పార్టీ ఇచ్చిన నమూనా పత్రంలో వారు చెప్పిన సమస్యలు వ్రాసుకుని గ్రామంలో జరిగిన రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్న ఏలూరు జిల్లా అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు గ్రామంలో గన్నికి ఘన స్వాగతం పలికిన గ్రామస్తులు.

గన్ని మాట్లాడుతూ వైజాగ్ లో 1000 కోట్లు అప్పు చేసి ఫేక్ సమ్మిట్ పెట్టి ఫేక్ కంపెనీలతో ఫేక్ ప్రతినిధులను తోసుకొచ్చి డప్పు కొట్టుకున్న జగన్. వైసిపి ప్రభుత్వం దిగిపోతేనే పోలవరం అమరావతి పూర్తవుతాయని ఆయన అన్నారు. రైతు ప్రభుత్వం అని పేరు చెప్పుకుంటూ అటు మెట్ట ఇటు పల్లం వరి మాగాణీ రైతులను, అక్వారంగ రితులను నట్టేట ముంచిన ప్రభుత్వం వెంటనే గద్దె దిగాలన్నారు. సచివాలయ ఉద్యోగుల ఉసురు తీసుకుంటున్న ప్రభుత్వం వెంటనే వారికి పి ఎఫ్ , భీమా, పెంషన్ ప్రీమియం వంటి సౌకర్యాలు వ్వనే కల్పించాలి. ఉద్యోగులారా జాగ్రత్త చట్టాన్నీ ఉల్లంగించకండి. మా ప్రభుత్వం రాగానే అటువంటి వారిపై కఠిన చర్యలు ఉంటాయన్నారు.గత ప్రభుత్వంలో చేసిన పనులకు బిల్లులు ఇవ్వకుండా వేదిస్తున్నారు. .చేసిన పనులకు డబ్బులు చెల్లించలేని ప్రభుత్వం ఇంకా అభివృద్ధి ఏమి చేస్తుంది.

ఈ కార్యక్రమంలో రెడ్డీ సూర్యచంద్రరావు, పాతూరి విజయ్, నల్లా ఆనంద్, మారిశెట్టి ప్రసాద్, కడియాల రవిశంకర్, నేకూరి ఆశీర్వాదం, మందలపు సత్యన్నారయణ, పాతూరి రాంప్రసాద్, కరణం పెద్దిరాజు, కాకర్లమూడి నాగపండూ, నౌడూ మహంకాళి, అడివేరావు, దొంతవరం మహంకాళి, దొంతవరం పెద్దిరాజు, ఘంటా యువరాజు మరియు స్థానిక తెదెపా నాయకులు పాల్గొన్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

## అల్లవరం టిడిపి కార్యాలయంలో సమావేశం



అల్లవరం మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు దెందుకూరి సత్తిబాబు రాజు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో సమావేశం కొరకు పార్టీ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేయటం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా అమలాపురం పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు పెచెట్టి విజయలక్ష్మి .అమలాపురం పార్లమెంట్ ప్రధానకార్యదర్శి అధికారి జయవెంకటలక్ష్మి పాల్గొన్నారు. అనంతరం సమావేశంలో మాట్లాడు మహిళా సాధికారత ఒక్క నారా చంద్రబాబునాయుడు తోనే సాధ్యమని మహిళలను అన్ని రంగాలలో ముందు నడిపించిన వ్యక్తి నారా చంద్రబాబు నాయుడు అని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో వేగిరాజు వెంకటరాజు, కడలి వెంకటేశ్వరరావు, కోపనాతి తాతాజీ, పోతుల నాగరాజు,తోట నరసింహారావు, మంతెన సురేష్ రాజు, కొల్లు విష్ణుమూర్తి, గెద్దాడ శ్రీనివాసరావు, నడింపల్లి చంటి రాజు, యూసకొను సాంబశివరావు, మండా రాంబాబు, యార్లగడ్డ ఏడుకొండలు, అయితాబత్తుల నాగేశ్వ రావు, రాయుడు రాంబాబు, రాసూరి రాంబాబు, నూక పెయ్యి రాం బాబు, వేగిరాజు శ్రీనివాసరాజు, దొమ్మేటి సత్యనారాయణ, ఏడుకొండలు, కాత్రు శ్రీనుబాబు,మామిడిశెట్టి శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

## మట్టి అక్రమ తవ్వకాలను అడ్డుకున్న టిడిపి



స్థానిక టిడిపి నాయకులు అక్కడున్న 200 జెసిబి మిషన్లను, మట్టి తో ఉన్న టెన్ టైర్ల భారీ లారీలను అడ్డుకోవడం జరిగిందని రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి గునిపే భరత్ అన్నారు.

ఆయన మాట్లాడుతూ మా నాయకుడు జ్యోతుల నెహ్రూ ఆదేశాల మేరకు మట్టి అక్రమ తవ్వకాలను నిలుపు చేయడం జరిగిందని తెలిపారు. అధికారులకు ఫోన్ చేసి వివరణ అడుగగా పొంతన లేని సమాధానాలు చెప్పి దాటవేసారన్నారు. పరిసర ప్రాంత రైతులను వివరణ కోరగా ఈ మట్టి తవ్వకాల కాంట్రాక్టర్ బడా వైసీపీ లీడర్ అని, అతనికి నియోజకవర్గ వైసిపి బడా నాయకుల అండదండలు ఉన్నాయని తెలిపారని భరత్ అన్నారు. ఈ మట్టిని లేఔట్లకి.వెంచర్స్ కి. ఇటుక బట్టీలకు ఇతర దూర ప్రాంతాలకు తరలిస్తున్నారని వైసీపీ నాయకులు వందల కోట్ల రూపాయలను జేబులో నింపుకుంటున్నారని భరత్ తెలిపారు. చెరువు లో గుప్పెడు మట్టిని కూడా ప్రైవేట్ వ్యక్తుల చేతిలో పడనివ్వమని ఆయన అన్నారు. దీనిపై మౌనంగా ఉన్న అధికారుల పైన, మట్టి కాంట్రాక్టర్ల పైన జిల్లా కలెక్టర్ వారు చర్యలు తీసుకోవాలని . మట్టి అక్రమ తవ్వకాలు ఆపాలంటూ నినాదాలు చేస్తూ జెసిబి ఎదురుగా మట్టితో ఉన్న లారీలు ఎదురుగా అడ్డుగా నిలబడినారు. దీనిపై భవిష్యత్తు ప్రణాళిక తీవ్రంగా ఉంటాదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భరత్ తో పాటు కొంగరపు.రాజు, జక్కల. చిన్ని, కొల్లపు. చంటి, ఇజ్జిన. వెంకటేష్, వడ్లపాటి. పవన్, కొల్లపు. చందు, ఇసుకపాటి. కిసాన్, పినిపే. అబి, కొల్లపు.సురేష్, గునిపే. కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి నేత వరుపుల రాజా కుటుంబ సభ్యులకు చంద్రబాబు పరామర్శ





కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ వరుపుల రాజా భౌతిక కాయానికి టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు నివాళులు అర్పించారు. రాజా ఆకస్మిక మరణంపై చంద్రబాబు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఎంతో రాజకీయ భవిష్యత్ ఉన్న రాజా మరణం తీరని లోటు అన్నారు. రాజా ఎప్పుడూ ప్రజల్లో ఉంటారని... కార్యకర్తలను కలుపుకుని వెళ్లడంలో ఆయన ముందు ఉండేవారిని చంద్రబాబు అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీ అభ్యర్థుల గెలుపుకోసం ఆయన ప్రయత్నించారని చంద్రబాబు అన్నారు. నిన్న సాయంత్రం వరకు ఆ పనిలోనే ఉన్న రాజా....ఇలా గుండెపోటుతో దూరం అవ్వడం దురదృష్టకరం అని చంద్రబాబు నాయుడు అన్నారు. కోవిడ్ అనంతరం చాలా మందిలో గుండెకు సంబంధించిన సమస్యలు వస్తున్నాయని చంద్రబాబు అన్నారు. వీటి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దీనికి తోడు ఇతర ఒత్తిళ్లు కూడా ప్రాణాలు తీస్తున్నాయని అన్నారు. రాజా మృతికి కోవిడ్ అనంతరం సమస్యలతో పాటు...ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసుల వల్ల ఒత్తిడికి గురవ్వడం కూడా ఒక కారణం అన్నారు.

అమరావతి

చైతన్యరథం

https://www.telugudesam.org/



పిన్నెల్లి సోదరుల మాటలు విని మమ్మల్ని ఇబ్బంది పెట్టిన పోలీసులను ఎవరినీ వదిలిపెట్టం. రాబోయే ఎన్నికల తర్వాత పిన్నెల్లి సోదరులు ఏ కలుగులో దాక్కుంటారో తెలియదు. వైసీపీ నాలుగేళ్ల పాలనలో డీఎస్సీ ప్రకటించలేదు. ఉద్యోగ అవకాశాలు కల్పించలేదు.

- యరపతినేని శ్రీనివాసరావు, గురజాల మాజీ ఎమ్మెల్యే

## వీరంకి గురుమూర్తిని పరామర్శించిన ఎంపీ కేశినేని



గన్నవరం సంఘటనలో అక్రమంగా అరెస్టై రాజమండ్రి సెంట్రల్ జైలు నుంచి బెయిల్ పై విడుదలైన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి గురుమూర్తిని తోట్లవల్లూరు గ్రామంలోని వారి స్వగృహంలో విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శ్రీనివాస్(నాని) పరామర్శించారు. ఈ సందర్భంగా కేశినేని నాని మాట్లాడుతూ సామాజిక సేవ ద్వారా ప్రజలకు దగ్గరైన గురుమూర్తి వంటి బిసి నాయకుడ్ని అక్రమ కేసులు బనాయించి జైలు కి పంపడం దుర్మార్గం. 1970లో ఆంధ్రప్రదేశ్లో ఎటువంటి పరిస్థితులు ఉన్నాయో అంతకన్నా అధ్వానంగా ప్రస్తుత ప్రభుత్వం ఉంది. రాష్ట్రంలో ఎక్కడ అభివృద్ధి జరగడంలేదని అన్నారు.

## ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం కోడెలది : నారా రోహిత్



ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న నాయకునికి మరణం అంటూ ఉండదని భౌతికంగా మన మధ్య లేకపోయినా మానసికంగా ప్రతి ఒక్క కార్యకర్త గుండెల్లో నాయకుడు చిరస్థాయిగా నిలిచిపోతారని ప్రముఖ సినీ నటులు, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు నారా రోహిత్ స్పష్టం చేశారు. అన్న నందమూరి తారకరామారావు శత జయంతి ఉత్సవాల్లో భాగంగా, స్వర్గీయ డాక్టర్ కోడెల శివప్రసాదరావు విగ్రహావిష్కరణల కార్యక్రమంలో భాగంగా ఆదివారం సత్తెనపల్లి రూరల్ మండలం పెద్ద మక్కెన, గర్నెపూడి గ్రామంలో గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ప్రముఖ సినీ నటులు నారా రోహిత్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి సత్తెనపల్లి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు యువనేత డాక్టర్ కోడెల శివరాం అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సినీ నటులు నారా రోహిత్ మాట్లాడుతూ తాను 2019 ఎన్నికల్లో పెద్దాయన డాక్టర్ కోడెల శివప్రసాదరావు ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నాని నేడు ఈ కార్యక్రమంలో ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించడం బాధాకరమైన విషయమని అన్నారు.

## దారి మళ్లుతున్న పేదల రేషన్ బియ్యం



సోమవారం నాడు జరిగిన స్పందన కార్యక్రమంలో వైసీపీ నాయకుల అవినీతి అక్రమాల నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ డాక్టర్ చదలవాడ అరవింద బాబు పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్ కు ఫిర్యాదు చేశారు. అనంతరం చదలవాడ మాట్లాడుతూ వైసీపీ నాయకుల ల్యాండ్.శాండ్.మైన్.వైన్. మాఫియాతో దోచుకున్నది చాలక పేద ప్రజల రేషన్ బియ్యాన్ని అడ్డదారుల్లో అమ్ముకొని పంది కొక్కుల్లా తింటున్నారని విమర్శించారు. వైసీపీ నాయకులు అక్రమ రేషన్ రవాణాపై ,అక్రమంగా రేషన్ నిల్వ ఉంచిన స్వప్న ట్రేడర్స్.కామదేను రైస్ మిల్లుల పై ఫిర్యాదు చేసిన కలెక్టరే ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

## దాచేపల్లిలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'



దాచేపల్లి టౌన్, 7,8వ వార్డులో గురజాల మాజీ శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గురజాల టౌన్‌లోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తల నడుమ "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి - ఇదేం ఖర్మ మన గురజాలకి" అనే పేరిట ప్రోగ్రాంని నిర్వహించడం జరిగింది. యరపతినేని శ్రీనివాసరావు దాచేపల్లి టౌన్, 7,8వ వార్డుల్లోని ఇంటింటికి వెళ్లి వారి సమస్యలను, వారు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకుని, ప్రస్తుత వైసీపీ ప్రభుత్వ పనితీరును, వారి వైఫల్యాలను ప్రజలకు వివరించి, వారి వద్ద నుండి అభిప్రాయ సేకరణ చెయ్యడం జరిగింది. గురజాల నియోజకవర్గంలో 9 మంది తెలుగుదేశం పార్టీ నాయకులను హత్య చెయ్యడం, అన్నెం పుణ్యం ఎరుగని 8 మంది చిన్నారులు వైసిపి వాళ్ళు చేసిన అక్రమ క్వారీ గంతల్లో పడి చనిపోవడం, వైసిపి వాళ్లు బీసీ,ఎస్సీ, ఎస్టీ, ఓసి, మైనారిటీలపై దాడులు చెయ్యడం, టిడిపి సానుభూతి పరుల ఆస్తులను ధ్వంసం చెయ్యడం, టిడిపి కార్యకర్త ఇంటికి నిప్పంటిచడం వంటి వాటిపై యరపతినేని పాంప్లెట్ల రూపంలో ప్రజలకు వివరించారు.

### ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com



### దుర్మార్గులను ప్రజాక్షేత్రంలో శిక్షించాలి

వైసీపీను ఓడించడానికి రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉండాలని మాజీ ఎమ్మెల్యే వై వి ఆంజనేయులు పిలుపునిచ్చారు. వైసీపీ ప్రభుత్వ దుర్మార్గాలను దుశ్చర్యలను ప్రజాక్షేత్రంలో ఎండగట్టి శిక్షించాలని ప్రజలకు,నాయకులకు,కార్యకర్తలకు మాజీ ఎమ్మెల్యే వై వి ఆంజనేయులు పిలుపునిచ్చారు. ఆదివారం ముప్పాళ్ల మండలం గోళ్ళపాడు గ్రామం లో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అంటూ మాజీ శాసనసభ్యులు వై వి ఆంజనేయులు పార్టీ నాయకులు , కార్యకర్తల తో నిర్వహించారు. వైసీపీ నాయకుల అవినీతి అక్రమాలను ప్రజలకు తెలియజేస్తూ.. టీడీపీ ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ ఇంటింటికి తిరుగారు. జగన్ ప్రభుత్వ తీరుతో రాష్ట్ర ప్రజలు పడుతున్న బాధలు, ఇక భరించలేము సహించలేమని ప్రజాస్వామ్యబద్ధ పాలన తెలుగుదేశంతోనే సాధ్యమని రాష్ట్ర ప్రజలు విశ్వసిస్తున్నారన్నారు.



జగ్గయ్యపేట నియోజకవర్గం, వందిగామ మండలం, దాములూరు గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు.



సత్తెనపల్లి మండలంలోని పెద్ద మక్కెన గ్రామంలో స్వర్గీయ నందమూరి తారకరామారావు, డాక్టర్ కోడెల శివప్రసాదరావు విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జీవీ ఆంజనేయులు, సినీ హీరో నారా రోహిత్, డాక్టర్ కోడెల శివరాం, నరసరావుపేట ఇంచార్జ్ అరవింద్ బాబు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

మనం ఓటును అమ్ముకునే స్థాయికి దిగజారి పోయామని, ఓటు మన బిడ్డల రాష్ట్ర భవిష్యత్తు అనేది అందరూ గుర్తించుకోవాలని కనీసం పట్టభద్రుల దగ్గర నుంచైనా ఆ మార్పు మొదలవ్వాలి.
- ఆలపాటి రాజేంద్రప్రసాద్, మాజీ మంత్రి



## కావలిలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో మాలేపాటి సుబ్బానాయుడు



కావలి రూరల్ మండలం, సర్వాయపాలెం పంచాయితీ, మాతినవారి పాలెం ప్రాథమిక పాఠశాలలో కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని ఉపాధ్యాయులను ప్రతి ఒక్కరిని కలిసి ఎం.ఎల్.సి పట్టభద్రుల తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి లక్కు చిన రమణారెడ్డికి తమ అమూల్యమైన ఓటు వేయాలని కోరారు. తూర్పు రాయలసీమ అభ్యర్థులైన వీరిద్దరిని 1వ ప్రాధాన్యత ఓటును వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించవలసిందిగా అందరినీ కోరారు.
ఈ సందర్భంగా వీరితోపాటు కావలి రూరల్ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి ఉప్పాల వెంకట్రావు, ఎంపీటీసీ జంపాని శీనయ్య, టిడిపి నాయకులు సందు వెంకయ్య, మన్నెం రామయ్య, మోర్ల సీనయ్య, మన్నెం తిరుపతి తదితరులు ఉన్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి
crnews.tdp@gmail.com

## ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీకాంత్‌కు ఓటు వేయాలని ప్రచారం



తూర్పు రాయలసీమ నియోజకవర్గ పట్టభద్రుల అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్‌కి ఓటు వేయమని ప్రచారంలో భాగంగా సీతరామాపురం మండలం సింగారెడ్డి పంచాయతీ, సంగసాని పల్లె లో ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ కప్పా ప్రభాకర్ రాజు, క్లస్టర్ ఇన్చార్జ్ వెంగళ శెట్టి వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శి పిడుగు రమేష్ సీనియర్ నాయకులు, వెంగళ శెట్టి వెంకటయ్య, జిల్లా ఎస్సి జాషువ,లక్ష్మి నారాయణ బూత్ కన్వీనర్ తురకా వెంకటేశ్వర్లు,బాషా, కన్నా,విజయ్, కిరణ్,మధు,హరీష్ తదితరులు పాల్గొన్నారు.



కొత్తూరు (128 బూత్) : తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ కంచర్ల శ్రీకాంత్‌కి ఎమ్మెల్సీ ఓటు వేయమని కోరుతూ ప్రచారం చేస్తున్న కొత్తూరు తెలుగు యువత.

## అత్యధిక మెజారిటీతో శ్రీకాంత్‌ను గెలిపించాలి : బొమ్మిరెడ్డి



ఈనెల 13వ తేదీ జరగబోవు తూర్పు రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేయుచున్న కంచర్ల శ్రీకాంత్‌కి ఒకటవ ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించవలసినదిగా ప్రతి తెలుగుదేశం పార్టీ కార్యకర్త కృషి చేయాలని మాజీ శాసన మండలి సభ్యులు, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ బొమ్మిరెడ్డి రాఘవేంద్ర రెడ్డి కోరారు. ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని శ్రీధర్ గార్డెన్స్ నందు జరిగిన తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొని ఆయన ప్రసంగిస్తూ ఈ ఎన్నికలలో అనుసరించ వలసిన వ్యూహాన్ని విపులంగా విశదీకరించినారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, నెల్లూరు పార్లమెంట్ టిడిపి ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో శ్రీకాంత్‌ను గెలిపించాలని ప్రచారం



తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా నెల్లూరు పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్, 13వ క్లస్టర్ ఇంచార్జ్ జలదంక సుధాకర్ ఆధ్వర్యంలో అమంచెర్ల గ్రామంలో పట్టభద్రుల అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్‌ని గెలిపించాలని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్చార్జి అబ్దుల్ అజీజ్ ప్రచారం చేయడం జరిగింది. ఈ సంధ్భంగా వారు మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు 14 ఏళ్లు సీఎంగా పని చేశారని ఏ రోజు కూడా ప్రజల మనోభావాలు దెబ్బతినేలా, ప్రజా సమస్యలు పట్టించుకోకుండా, వ్యక్తిగత అంశాలకు ప్రాధాన్యత ఇచ్చేలా వ్యవహరించ లేదని. ఆయన సమాజాభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇచ్చేవారని అన్నారు. రాబోవు 2024 సంవత్సరంలో మన ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే ఈ వాలెంటరు వ్యవస్థకు తగ్గ ప్రాధాన్యత నిస్తూ వాళ్ళ చదువుకున్న గౌరవానికి ఏ మాత్రం తీసుకోకుండా తగు ఉద్యోగాలు కల్పించేందుకు చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని వాలంటీర్ వ్యవస్థ ఇంకా గొప్పగా చెప్పుకునే విధంగా చంద్రబాబు నాయుడు రూపకల్పన చేస్తారని చెప్పడం జరిగింది.

## కంచర్ల శ్రీకాంత్‌ను మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలి



వెంకటగిరి నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు నియోజకవర్గ ఇంచార్జీ కురుగొండ్ల రామకృష్ణ ఆదేశాల మేరకు క్లస్టర్ ఇంచార్జ్ రాయి సత్యనారాయణ, మాజీ మండల పార్టీ అధ్యక్షులు రాయి మస్తాన్ నాయుడు,యూనిట్ ఇంచార్జి జడపల్లి కోటేశ్వరరావు సూచనల మేరకు బాలాయపల్లి మండలంలోని అంబల పూడి గ్రామంలో గ్రాడ్యుయేట్ , టీచర్స్ ఓటర్స్ కలిసి మీ అమూల్యమైన మొదటి ప్రాధాన్యత ఓటును కంచర్ల శ్రీకాంత్ కు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించవలసినదిగా కోరడమైనది. ఈ సందర్భంగా మండల ఐటీడీపి కోర్డినేటర్ బూతు ప్రసన్న కుమార్ ఓటర్స్‌తో మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్, మెగా డీఎస్సీ ప్రైవేట్ కంపెనీ తీసుకొచ్చి 75% స్థానికులు స్థానం కల్పిస్తానని చెప్పి ఉన్న ప్రైవేట్ కంపెనీలను పక్క రాష్ట్రాలకు దారుమూతున్న ప్రభుత్వానికి మనం ఓటేసేది అని మీరు ఆత్మ పరిశీలన చేసుకొని, వాస్తవాలు తెలుసుకొని, వైకాపా ప్రలోభాలను తిప్పకొట్టి టిడిపి బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి కంచర శ్రీకాంత్‌ని అత్యధిక మైజారిటీ గెలిపించవలసినదిగా కోరడం జరిగింది.

## బాధ్యతగల పౌరునిగా ఆలోచించి ఓటు వేయాలి : కోటంరెడ్డి



బాధ్యతగల పౌరులుగా ఆలోచించి, డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని నెల్లూరు నగర ఇంఛార్జి కోటంరెడ్డి శ్రీనివసులురెడ్డి కోరారు. తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎన్నికల్లో భాగంగా నెల్లూరు నగరంలోని ఏడవ డివిజన్ పరిధిలోని లక్ష్మీపురం ప్రాంతంలో పర్యటించి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కోటంరెడ్డి మాట్లాడుతూ, శాసనమండలి రద్దుకు ప్రయత్నించిన వైసిపి ప్రభుత్వానికి వైసిపి అభ్యర్థికి శాసనమండలికి ఓటు అడిగే హక్కు లేదని విమర్శించారు.

రాయలసీమ

చైతన్యరథం

https://www.telugudesam.org/



రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వ దుర్మార్గ పాలనకు పట్టభద్రులు, ఉపాధ్యాయులు, నిరుద్యోగులు ఓటుతో బుద్ధి చెప్పాలి. అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లో సీపీఎస్ రద్దు చేస్తానని ఇచ్చిన హామీ మరచి ఉద్యోగులను మోసం చేశారు.

- గౌరు చరిత, పాణ్యం టీడీపీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే

# భూమిరెడ్డిని గెలిపించాలని రాయచోటిలో ప్రచారం



రాయచోటి నియోజకవర్గం ఇన్చార్జి ఆర్ రమేష్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం సంబేపల్లి మండలంలోని రౌతుకుంట, బోయపల్లె, దిన్నేమీద పల్లె, వంగిమళ్ళవాళ్ళపల్లె, హరిజనవాడ బాటవారిపల్లె లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్ శాసనమండలి ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమం టిడిపి మండల అధ్యక్షుడు చిన్న రెడ్డయ్య యాదవ్, యూనిట్ ఇన్చార్జి ఖాదర్బాషా ఆధ్వర్యంలో జరిగినది. ఈ కార్యక్రమంలో బత్తిని బాలకృష్ణ ఖాదరవల్లి రెడ్డి భాష మమతా బెనర్జీ చలపతిగ్రామ తెలుగుదేశం నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# భూమిరెడ్డిని గెలిపిద్దాం



పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలప్రచారం లో భాగంగా అనంతపురం జిల్లా పార్లమెంట్ డాక్టర్స్ సెల్ అధ్యక్షురాలు డాక్టర్ పత్తి హిమబిందు గుంతకల్ పట్టణంలోని పలు వ్యాపార సంస్థలు, విద్యాసంస్థలు, యూనియన్ ఆఫీసులకు వెళ్లి (రాష్ట్ర, మరియు కేంద్ర) టీడీపీ పార్టీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించివల్సిందిగా ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డి. నారాయణ, రఘురాం, ఆనంద్, వెంకట శివ, సూర్యనారాయణ, బ్రహ్మయ్య, రాజగోపాల్, ఎర్రి స్వామి, తిప్పయ్య, శ్రీనివాసులు, శ్రీరాములు, రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు..

# అత్యధిక మెజారిటీతో భూమిరెడ్డిని గెలిపించండి



భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపిపించాలని బీసీ జనార్దన్ రెడ్డి గారు. తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు. బనగానపల్లె మాజీ శాసనసభ్యులు బీసీ జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో బనగానపల్లె నియోజకవర్గంలోని అవుకు మండలం అవుకు గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పని చేసే గ్రాడ్యుయేట్ ఉద్యోగస్తులను బీసీ జనార్దన్ రెడ్డి కలిసి పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల అభ్యర్థి "భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి"కి మద్దతుగా మొదటి (1) ప్రాధాన్యతగా ఓటు వేసి వేయించి గెలిపించ గలరని ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భూమిరెడ్డికి మద్దతుగా మడకశిరలో ప్రచారం



తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు ఈరోజు మడకశిర పట్టణంలో పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డికి మద్దతుగా మడకశిర పట్టణ, మడకశిర మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రచారంలో పాల్గొనడం జరిగినది. ఈ ప్రచారంలో పట్టభద్రుల నుంచి తెలుగుదేశం పార్టీ బలపరిచిన అభ్యర్థికి మంచి స్పందన లభించింది.



సింగనమల నియోజకవర్గం ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసానాయుడు, ముంటిమడుగు కేశవరెడ్డి సూచన మేరకు నార్పల మండల కేంద్రం తిక్కస్వామి ఏరియాలో పశ్చిమ రాయలసీమ పట్టభద్రుడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో భూమి రెడ్డి రాజగోపాల్ రెడ్డి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని ఇంటింటికి తిరిగి ప్రచారం చేసిన కన్వీనర్ ఎరినాగప్ప, క్లస్టర్ ఇంచార్జ్ పి ఎల్ లక్ష్మీ నారాయణ ఎక్స్ ఎంపిటిసి వేణుగోపాల్, మాజీ కోఆప్షన్ సభ్యులు సాలెహ, యూనిట్ ఇంచార్జి లు శివారెడ్డి, నాగేంద్ర, జిల్లా తెలుగుయువత కార్యదర్శి రాధకృష్ణ, విబుది రమేష్ తదితరులు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com



**ఉరవకొండలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం**

ఉరవకొండ నియోజకవర్గ స్థాయిలో విడపనకల్ మండలంలోని పాల్తూరు గ్రామంలో పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఉపాధ్యాయులుకు, గ్రాడ్యుయేట్ ఓటర్ లకు విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలోలో విడపనకల్ మండల కన్వీనర్ చిన్న మరయ్య, కాల్వ మరయ్య తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ ఎలక్షన్లో భాగంగా ఒకటో డివిజన్ రెండో డివిజన్ 50వ డివిజన్‌లలోఎలక్షన్ ప్రచారం చేయడం జరిగింది. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ దొరబాబు, మాజీ మేయర్ కటారి హేమలత, మాజీమార్కెట్ కమిటీ ఛైర్మన్ బాలాజీ, సీఎం టీ త్యాగరాజ, రాజశేఖర్, టీడిపి నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు



తెలుగుదేశం పార్టీ పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డితో కడపలోని రెడ్డప్ప గారి శ్రీనివాసులు రెడ్డి కార్యాలయంలో భేటీ అయిన టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్.



ఉరవకొండ పెద్ద కౌకుంట్ల గ్రామంలో బూత్ కమిటీ సభ్యులకు ఓటర్ లిస్టు పై అవగాహన సమావేశంలో భాగంగా బెలుగుప్ప, కూడేరు మండలాల నాయకులు, కార్యకర్తలతో సమావేశమైన శాసనసభ్యులు పయ్యావుల కేశవ్.

# రాష్ట్రీయం

చైతన్యరథం
https://www.telugudesam.org/



విశాఖలో నిర్వహించింది గ్లోబల్ ఇన్వెస్టర్ సమ్మిట్ కాదు. ముమ్మాటికి లోకల్ ఫేక్ సమ్మిట్. సంతకాలు, పత్రాలు, పేర్లు లేకుండా చీకటి ఎంవోయూలు చేశారు.

– నారా లోకేశ్, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి

## ఎమ్మెల్సీ ఎన్నికలపై అవగాహన కల్పించిన టిడిపి నాయకులు



ప్రకాశం జిల్లా మార్కాపురం పట్టణంలోని 30వ వార్డులో నియోజకవర్గం పోల్ మేనేజ్మెంట్ ఇంచార్జ్ కందుల రామిరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఎమ్మెల్సీ ఎన్నికలపై అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఇంటింటికి తిరుగుతూ పాంప్లెట్లు పంపిణీ చేసి ఎమ్మెల్సీ ఎన్నికలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్చార్జి గోలమరి మహేష్ రెడ్డి ఏరువ శ్రీనివాసరెడ్డి మాజీ కౌన్సిలర్లు పాల్గొన్నారు

## టీడీపీ నాయకుడికి నివాళులర్పించిన బేబీ నాయన



గత రెండురోజుల క్రిందట అకశ్మాత్తుగా గుండె పోటుతో అకాల మరణం చెందిన తెలుగుదేశం పార్టీ ప్రత్తిపాడు ఇంచార్జ్ వరుపుల. రాజా కి సోమవారం బొబ్బిలి కోటలో నియోజకవర్గ ఇంచార్జ్ ఆర్ వి ఎస్ కె కె రంగారావు (బేబినాయన ) ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులు ముఖ్య నాయకులు తో కలసి రాజా పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని. ప్రగాఢ సానుభూతి తెలియపరుస్తూ నివాళులు అర్పించడం జరిగింది.

## రాష్ట్రంలో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయం



కోసిగి: రాష్ట్రంలో రాబోయే రోజుల్లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమని కేంద్రమాజీ మంత్రి, టీడీపీ జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల జయ సూర్యప్రకాష్ రెడ్డి జోస్యం చెప్పారు. సోమవారం కోసిగిలో టీడీపీ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కోట్ల మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అరాచక పాలన కొనసాగుతోందని ఆరోపించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు చేసి సీఎం గద్దెనెక్కిన తర్వాత అన్నింటినీ విస్మరించారని దుయ్యబట్టారు. జగన్ దుష్ట పాలనను అంతమొందించాలని పిలుపునిచ్చారు.

# యువతను మోసగించిన జగన్



అధికారంలోకి రాగానే మొట్టమొదట ప్రభుత్వ ఉద్యోగాల్లో ఖాళీగా ఉన్న 2. 30 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తానని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మాట తప్పి మడమ తిప్పారని టిడిపి నేతలు తెలిపారు. మాజీ కేంద్ర మంత్రివర్యులు, తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి మేరకు సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ నేత ఆదెన్న మాట్లాడుతూ ప్రతి ఏడాది జనవరిలో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని చెప్పి వనిరుద్యోగ యువతను మోసం చేశారని ఆరోపించారు. వైయస్సార్సీపి ప్రభుత్వం అధికారం చేపట్టి నాలుగేళ్లు అవుతున్నా ఒక్క డీఎస్సీ జరపలేదని మండిపడ్డారు. నారా చంద్రబాబు నాయుడు తన హాయంలో రెండు డీఎస్సీలు జరిపి 17, 591 ఉద్యోగాలు ఇచ్చిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బనవాసి ఆదినారాయణ రెడ్డి, కదిరికోట ఆదెన్న, మాజీ జిల్లా వక్ఫ్ బోర్డు డైరెక్టర్ జి. అల్తాఫ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప్పర (సగర) ఫెడరేషన్ మాజీ డైరెక్టర్ ఉప్పర ఆంజనేయులు, అడ్వకేట్ కె. టి. మల్లికార్జున, ఎమ్మిగనూరు మండలం మాజీ ఆత్మ చైర్మన్ కందనాతి శ్రీనివాసులు, పట్టణ టిడిపి ముస్లిం మైనార్టీ నాయకులు కె. యం. డి. జబ్బార్, మాదిరే పీర్ బాషా, గోరా బాషా, మహబూబ్ బాషా, ఆఫ్గన్ వలి భాష, జహంగీర్, బంగారు షాప్ యూసుఫ్ . 16 వ వార్డు టిడిపి నాయకులు, బెస్త హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థులను గెలిపించాలి: అనిత



రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థులను గెలిపించాలని తెలుగుమహిళ రాష్ట్ర అధ్యక్షులు వంగలపూడి అనిత అన్నారు. స్థానిక టిడిపి నేతలతో కలిసి పాయకరావుపేట మండలంలో ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా ఇంటింటి తిరిగి టిడిపి అభ్యర్థి చిరంజీవినాయుడు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. జగన్ ప్రజా వ్యతిరేక విధానాలకు బుద్ధి చెప్పాలంటే ఓటే సరైనా ఆయుధమన్నారు. ముఖ్యంగా యువత తప్పకుండా ఎమ్మెల్సీ ఓటు హక్కును వినియోగించుకుని వైసిపిని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## భూమిరెడ్డి గెలుపునకు కృషి చేయాలి: వేదవ్యాస్



ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాలరెడ్డి గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మాజీ శాసనసభ్యులు తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు బూరగడ్డ వేదవ్యాస్ పిలునిచ్చారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడుతూ జగన్ అని రంగాలను నిర్వీర్యం చేశారన్నారు. ఉదోగ్యాల పేరిట యువత మోసం చేశారని ఆరోపించారు. ఈ దోపిడీ, అరాచక పాలన నుంచి విముక్తి కావాలంటే తప్పకుండా టిడిపి అధికారంలోకి రావాల్సిందే అన్నారు. ముందుకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి బలపర్చిన అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు.

# కళింగ వైశ్య నాయకులు రమేష్ క్షమాపణలు చెప్పాలి



పలాస కాశీబుగ్గలోని కన్యకా పరమేశ్వరి ఆలయంలో కళింగవైశ్య నాయకులు రమేష్ పాలాభిషేకం చేయించుకోవడం అపచారం అని, ఈ విషయాన్ని ఇప్పటికే పలువురు ఆధ్యాత్మిక వేత్తలు స్పష్టం చేశారని టీడీపీ వాణిజ్యవిభాగం రాష్ట్ర జనరల్ సెక్రటరీ కోరాడ హరగోపాల్ తెలిపారు.

ఈ మేరకు సోమవారం నగరంలోని స్థానిక జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆలయంలో అమ్మవారికి చేయాల్సిన పాలాభిషేకం రమేష్ ఏ విధంగా చేసుకుంటారో కనీసం ఆలోచన లేకపోవడం , కనీసం వైసీపీలో ఉన్న కళింగ వైశ్యనాయుకులు మాట్లాడకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా ఆయన చేసిన తప్పును ఖండిస్తూ ఆయనపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి చర్యలను తాము పూర్తి ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. వైసీపీ అధికారంలోకి రాక ముందు ప్రతిపక్షనేతగా ఇప్పటి సీఎం జగన్మోహన రెడ్డి కళింగవైశ్యులకు ఇచ్చిన హామీలను గూర్చి వైసీపీలో ఉన్న కళింగ వైశ్య నాయకులు చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక కళింగ వైశ్యులకు బీసీ డీ జాబితాలో చేర్చారని, జాతి ప్రయోజనాలను కాపాడేదిశగా టీడీపీలోని కళింగ వైశ్య నాయకులు ఎన్నడూ పోరాడతారని గుర్తు చేశారు. జామి జీమ శంకరరావు మాట్లాడుతూ ఆధ్యాత్మిక కేంద్రంగా భాసిల్లుతున్న భారత దేశంలో మనం పుట్టడం చాలా అదృష్టమని, పలాస కాశీభుగ్గ కన్యకా పరమేశ్వరి ఆలయంలో రమేష్ పాలాభిషేకం చేయించుకోవడం సరికాదని, ఇలాంటి చర్యలును తాము ఖండిస్తున్నామని, వైసీపీ లో ఉన్న కళింగ వైశ్యులు కూడా ఖండిస్తూ ఆయన పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కళింగ వైశ్య నాయకులు ఇప్పిలి ప్రసాద్, బరాటం గుప్తా, పొట్నూరు తులసీరాం, తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

పార్టీ పాటలు

## సచివాలయ సిబ్బందికి శఠ గోపం

అన్ని వర్గాల వారిని ఇబ్బంది పెట్టి సీఎం జగన్ తన తన మానస పుత్రిక అయిన గ్రామ సచివాలయ సిబ్బందిని కూడా వదలి పెట్ట లేదు. గ్రామ సచివాలయాల ఏర్పాటుతో దేశంలో కొత్తవరవడి సృష్టించామని, లక్షల మందికి ఉద్యోగాలు కల్పించామని వైసిపి సర్కార్ గొప్పలకు పోతుంది. అయితే సచివాలయం సిబ్బందిని, వాలంటీర్లను కూడా మోసం చేస్తోంది. 4 లక్షల మందికి కల్పించవలసిన ప్రయోజనాలను ఎగ్గొడుతుంది సచివాలయం సిబ్బంది ప్రొబేషన్ ప్రకటించే ఆరు నెలలు గడిచినా వారి ఖాతాల్లో పిఎఫ్, బీమా, పెన్షన్ ప్రీమియం జమ చేయడం లేదు. అసలు పీఎఫ్ ఖాతాలే తెరవలేదంటే ఆశ్చర్యం కలుగుతుంది. సచివాలయ కార్యదర్శులకు ఇస్తున్న రూ.26వేల నుంచి సుమారు రూ. 4వేలు దాకా కట్ చేస్తుంది. అయినా ఒక్క ప్రయోజనం కూడా ఉద్యోగులకు అందడం లేదు. కనీసం వారికి హెల్త్ కార్డు కూడా ఇవ్వకపోవడం పట్ల ఆందోళన కలిగిస్తోంది. ఇక వాలంటీర్ల సంగతి చెప్పనక్కరలేదు. ఎటువంటి ప్రయోజనాలకు నోచుకోకుండా అల్లాడి పోతున్నారు. ప్రభుత్వం అయితే తమతో పని చేయించుకున్న ప్రయోజనాలు కల్పించడంలో తీవ్ర నిర్లక్ష్యం చేస్తుందని వాలంటీర్ల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సచివాలయం సిబ్బంది పిఎఫ్ ప్రారంభించకపోవడంతో నయా పైసా కూడా వారి ఖాతాలో జమ కాకపోవడంతో ఒక్కొక్కరు దాదాపు రూ. 60 వేలు నష్టపోయారు. గ్రామ సచివాలయంలో 1.34 లక్షల మంది కార్యదర్శులను నియమించారు. పలు కారణాలతో పలువురు ఉద్యోగాలు మానేయడంతో 1.17 లక్షలు మంది ప్రస్తుతం పని చేస్తున్నారు. వారిలో దాదాపు లక్ష మందికి ప్రొబేషన్ ప్రకటించారు. వారికొచ్చే రూ.26 వేల జీవితంలో ప్రతినెల ఏపీ జి ఎల్ టి కోసం రూ. 850, సిపిఎస్ కోసం రూ 2,690 ఈహెచ్ఎస్ కోసం రూ. 371 రూపాయలు కట్ చేస్తున్నారు ఈ డబ్బును ఉద్యోగుల ఎన్పీఎస్ ఖాతాలో జమ చేయాలి. ప్రొబేషన్ ప్రకటించాక సచివాలయ ఉద్యోగులు ఆరు నెలలు ఆర్నెల్ల జీతాలు తీసుకున్నారు. ఈ లెక్కన ఉద్యోగుల సొమ్మును సుమారు రూ.256 కోట్లు కట్ చేశారు. ఈ సొమ్మంతా ప్రభుత్వం వద్ద ఉంది. పాతికమంది ఉద్యోగులున్న చిన్న కంపెనీల సైతం ఆయా ఉద్యోగులకు పిఎఫ్, ఇన్సూరెన్స్, పెన్షన్ నెలవారీ చెల్లించి వారి సామాజిక భద్రతకు తోడ్పడతాయి. అది ఉద్యోగుల పట్ల ఆయా కంపెనీలకు కనీస బాధ్యత కూడా. ఇంత మందిని ప్రభుత్వ రంగంలో నియమించిన వైసీపీ సర్కార్ వారికి సామాజిక భద్రత పథకాల అమలు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. ఉద్యోగుల ప్రయోజనాల కోసం 38 నెలలపాటు ఒక్క పైసా కూడా చెల్లించకుండా వారి పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి అర్థం అవుతుంది. ప్రొబేషన్ ప్రకటించక ముందు సచివాలయంలో ఉద్యోగులతో పాటు వాలంటీర్లకు భీమా ఖాతాలు తెరవాలని సాక్షాత్తు కేంద్ర ప్రభుత్వ సంస్థ ప్రావిడెంట్ ఫండ్ కార్యాలయం నోటీసులు ఇచ్చింది. కోర్టు ఉత్తర్వులనే ఖాతర్ చేయని జగన్ సర్కార్‌కు ఇది ఒక లెక్క, అందుకని ఏమాత్రం పట్టించుకోలేదు. సచివాలయ సిబ్బందికి జీతాలు ఏ రూపంలో ఇచ్చినా ఉద్యోగులకు ఏం పేరు పెట్టుకున్న సామాజిక భద్రత ప్రయోజనాలు కచ్చితంగా అమలు చేయాలని చట్టం స్పష్టం చేస్తుంది. అమలు చేయవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై వుంది.

# ధరా ఘాతంతో ప్రజలు ఆర్థిక దివాళా

రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలను ఒక పద్ధతి లేకుండా పెంచేస్తున్నది. కస్టమర్, ఫిక్సడ్, ఓవర్‌లోడ్, ట్రూ అప్ ఛార్జీల పేరుతో రెండు నెలలకోసారి ఏదో ఒక రూపంలో ప్రజల నుండి భారీగా వసూలు చేస్తున్నారు. భారాల మీద భారాలు మోపుతూ విద్యుత్ వినియోగదారుల నడ్డి విరుస్తోంది రాష్ట్ర ప్రభుత్వం. ఇప్పటికే ఏడాది కాలంలో రెండు సార్లు ఛార్జీలు పెంచిన ప్రభుత్వం. నాలుగేళ్లలో సర్దుబాటు వ్యయం పేరిట భారీగా విధ్యుత్తు చార్జీలు 7 సార్లు పెంచి ఒక్క విధ్యుత్తు రంగంలోనే దశల వారీగా,రక,రకాల పేర్లతో ప్రజల పై రూ 16 వేల కోట్లు చార్జీల భారం మోపిన జగన్ ప్రభుత్వం మరోసారి విద్యుత్ పంపిణీ సంస్థలు ప్రతిపాదించిన రూ.3082.99 కోట్ల సర్దుబాటు ట్రూ అప్ ఛార్జీలను పెంచేందుకు ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి %ళి%ఎపిఇఆర్‌సి%ల% మరోసారి అనుమతిచ్చింది. 2021-22 ఆర్థిక సంవత్సరంలో మొదటి త్రైమాసికంలో రూ.314.17 కోట్లు, రెండో త్రైమాసికంలో రూ.949.93 కోట్లు, మూడో త్రైమాసికంలో రూ.784.74 కోట్లు నాల్గవ త్రైమాసికంలో రూ.1,034.15 కోట్ల చొప్పున నష్టం వచ్చినట్లు పేర్కొంది. 60313.2 మిలియన్ యూనిట్లు (ఎంయు) విద్యుత్ అమ్మకాలు చేసినట్లు వెల్లడించింది. ఈ ట్రూఅప్ వసూలు చేసుకునేందుకు ఎపిఇఆర్‌సి అనుమతిచ్చింది. దీని ప్రకారం ఎపిఎస్‌పిడిసిఎల్ వినియోగదారులపై రూ.1,199.97 కోట్లు, ఎపిఇపిడిసిఎల్ వినియోగదారులపై రూ.1,165.24 కోట్లు, ఎపిసిపిడిసిఎల్ వినియోగదారులపై రూ.717.77 కోట్లు చొప్పున భారం పడనుంది.మొత్తం రూ.3,082.99 కోట్లను 2023-24 ఆర్థిక సంవత్సరంలో వినియోగదారుల నుంచి వసూలు చేసుకునేందుకు డిస్కమ్‌లకు ఇఆర్‌సి అనుమతిచ్చింది. ఇప్పటికే డిస్కమ్‌లు రూ.2,900 కోట్ల భారాన్ని వినియోగదారుల వద్ద గతేడాది ఆగస్టు నుంచి వసూలు చేస్తున్నారు.పెరిగిన ధరలతో పేదవారే కాదు మధ్యతరగతి ప్రజలూ కుదేలవుతున్నారు.ముఖ్యమంత్రిగా ప్రమాణ శ్వీకారం చేసిన సందర్భంగా విధ్యుత్తు ఛార్జీలు పెంచబోనని ప్రజలకు హామీ ఇచ్చిన జగన్ రెడ్డి నాలుగేళ్లలో 8 సార్లు విద్యుత్తు చార్జీలు పెంచి ప్రజల పై రూ 20 వేల కోట్ల భారం మోపారు.ఇదే సమయంలో డిస్కం లు రూ 50 వేల కోట్ల అప్పులు పాలు అయ్యాయి.ఎప్పుడో కొని పంపిణి చేసిన విద్యుత్తు కు కొన్నేళ్ల తరువాత ట్రూ అప్ చార్జీల పేరుతొ ప్రజలనుంచి గోళ్ళూడగొట్టి వసూలు చేస్తున్నారు.మూడేళ్ళలో రెండు సార్లు ఆర్టీసీ చార్జీలు పెంచి ప్రజల పై రూ 2,500 కోట్ల భారం మోపారు.

అధిక ధరలు,పన్నులు సామాన్యులకు పెనుభారంగా పరిణమించి వారి జీవితాల్లో గాడాంధకారం అలుముకొన్నది. ఈ ధరాఘాతాన్నిఎలా భరించాలి అంటు ప్రజలు ఆందోళన చెందుతున్నారు. పేద,మధ్య తరగతి ప్రజల పై అధిక ధరల భారం మోయలేనంతగా ఉంది.పెట్రోలు ,డీజీలు,గ్యాస్, ఆహార,నిత్యావసర వస్తువులు,కూరగాయలు సమస్త వస్తువుల ధరలు భరించలేనంతగా పెరిగాయి .జగన్మోహన్ రెడ్డి నాలుగేళ్ల పరిపాలన సమస్తం ప్రజా ఫీడన పరాయణమే తప్ప ప్రజలకు ఒరిగింది శూన్యం. బడుగు జీవులకు భాధలు తప్ప బతుకు లేకుండా చేశారు.భాధ్యత లేని జగన్ ఏలుబడిలో పెరుగుతున్న ధరల దాటికి,పన్నుల బాదుడుకు ప్రజల జీవితాలు గిడస బారాయి. ప్రజల పై ఏడా,పెడా పన్నుల భారం మోపి జలగల్లా జనం రక్తాన్ని కాసులుగా పిండుకొంటున్నారు. పెరిగిన ధరల దాటికి పేద,మధ్య తరగతి ప్రజలు, చిరు ఉద్యోగులు జీవించడానికే నానా అవస్థలు పడుతున్నారు. ప్రైవేటు రంగంలో పనిచేసే ఉద్యోగులే కాదు ప్రభుత్వంలో పనిచేసే చిరుద్యోగుల జీవన ప్రమాణాలు దారుణంగా దెబ్బతిన్నాయి. ప్రతినెలా కుటుంబ పోషణ కోసం అప్పులు చేయాల్సిన పరిస్థితి ఉండటంతో ఇటీవల ప్రభుత్వ రంగంలో పనిచేసే ఉద్యోగులు కూడా ఆత్మహత్యలకు పాల్పడుతున్న పరిస్థితులు చూస్తున్నాము. కేంద్ర ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ ధరలను భారీ ఎత్తున పెంచి సామాన్యుడి నడ్డి విరిచింది.అదికూడా ఐదు,పది రూపాయలు కాదు. వంటగ్యాస్ సిలిండర్‌పై ఏకంగా 50 రూపాయలు, వాణిజ్య అవసరాలకు ఉపయోగించే సిలిండర్‌పై ఏకంగా రూ.350.50లు పెంచింది. ఫలితంగా రోడ్డు పక్కన విక్రయించే టీ నుండి అన్ని రకాల తినుబండారాల ధరలు పెరిగి సామాన్యులు సమిధలు కానున్నారు. సామాన్యుడిపై పెనుభారం మోపిన మోడీ ప్రభుత్వం అదే సమయంలో విమానాలకు వాడే ఇంధనం ధరలను గణనీయంగా తగ్గించడం అంటే కేంద్ర ప్రభుత్వం ఎవరి పక్షమో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు.కేంద్ర ప్రభుత్వం 2014 లో మొదటిసారి అధికారంలోకి వచ్చినప్పుడు రాష్ట్రంలో వంటగ్యాస్ ధర 414 రూపాయలు ఉండగా ఇప్పుడు గ్యాస్ రీఫిల్ సిలిండర్ ధర రూ.1152 అయ్యింది. డెలివరీ ఖర్చుతో కలుపుకుంటే దాదాపు రూ.1200 అవుతుంది. దేశీయ కరెన్సీ విలువను పరిగణలోకి తీసుకుంటే గ్యాస్ ధర మనదేశంలోనే అత్యధికం.కీలకమైన వంటగ్యాస్ ధరను ప్రజలు భరించలేనంతగా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పెంచుకుంటూపోతోంది. పేద ప్రజలు గ్యాసకు ప్రత్యామ్నాయం వెతుక్కోవాల్సిన స్థితి ఏర్పడుతోంది.

గ్యాస్ ధరలే కాదు పెట్రోల్, డీజిల్ ధరలు రూ.112, రూ.100 నుంచి ఏమాత్రం దిగువకు రాని పరిస్థితి ఉంది.పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలతోపాటు ఇంటి అద్దెలు, విద్యుత్ ఛార్జీలు, సొంతిల్లు కలిగిన వారికి ఆస్తి పన్ను, విద్య, వైద్యంలో పెరిగిన ఖర్చులు, కూరగాయలు, పాలు ఇతర నిత్యావసర ధరలతో అన్ని తరగతుల ప్రజలూ విలవిల్లాడుతున్నారు. పెరుగుతున్న ఖర్చులకు అనుగుణంగా ప్రజల ఆదాయాలు లేకపోవడంతో కుటుంబ పోషణ కోసమే ఇబ్బందులు పడుతున్న పరిస్థితులు నెలకొన్నాయి.మరోవైపు ఉన్న అరకొర ఉపాధి కూడా ప్రశ్నార్థకంగా మారుతోంది. సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమి తాజాగా విడుదల చేసిన గణాంకాల ప్రకారం నిరుద్యోగ రేటు గణనీయంగా పెరుగుతోంది. జనవరిలో 7.14శాతంగా ఉన్న నిరుద్యోగ రేటు ఫిబ్రవరిలో 7.45 శాతానికి చేరింది. ఆంధ్రప్రదేశ్ లో నిరుద్యోగ రేటు 13. 6 శాతం వున్నది. జాతీయ సగటు కన్నాఏపీ లోనే నిరుద్యోగ రేటు అధికం.పట్టణాలతో పాటు, గ్రామాల్లో కూడా పనులు లేక ఉసురోమంటున్న వారి సంఖ్య పెరుగుతోంది. దీంతో ప్రజల కొనుగోలు శక్తి రోజు,రోజుకి తగ్గుతోంది. ఈ పరిస్థితుల్లో ప్రజలకు అండగా ఉండాల్సిన ప్రభుత్వాలు దానికి భిన్నంగా వ్యవహరిస్తూ ప్రజల పై ఇష్టాను సారం భారాలు మోపుతూ నడ్డి విరుస్తున్నాయి.జగన్ పాలనలో భాధలు తప్ప బడుగు జీవులకు బతుకు లేకుండా చేశారు. అధికారంలోకి వస్తే ధరలు తగ్గించేందుకు ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీని తుంగలో తొక్కారు. ధరలు పెరిగి ప్రజలు ఆహాకారాలు చేస్తున్నా పెరిగిన దరలపై ముఖ్యమంత్రి జగన్ ధరల పెరుగుదలపై సమీక్షించి ఎరుగరు. జగన్ ఏలుబడిలో ధరల ధాటికి,పన్నుల పెంపుకు, విద్యుత్తు,ఆర్టీసీ చార్జీల బాదుడుకు ప్రజల జీవితాలు గిడసబారాయి.



నీరుకొండ ప్రసాద్

ప్రజావాణి

చైతన్యరథం

https://www.telugudesam.org/



అనంతపురంలో పోలీసులపై రాళ్ల వేసిన వైసిపి నాయకులను వెంటనే అరెస్టు చేయాలి. గన్నవరంలో రాయి దెబ్బ తగిలితే హత్యాయత్నం కింద టిడిపి నేతలను అరెస్టు జైల్లో పెట్టిన విషయాన్ని జగన్ గుర్తు చేసుకోవాలి.
- వర్ల రామయ్య, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు

## రాజా హఠాన్మరణం పార్టీకి తీరని లోటు: దేవినేని



ప్రత్తిపాడు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ వరుపుల రాజా హఠాన్మరణంపై పార్టీకి తీరని లోటని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. గొల్లపూడి పార్టీ కార్యాలయంలో పార్టీ నేతలతో కలిసి వరుపుల రాజా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ, రాజా కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## భూమిరెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపిద్దాం



ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంభూపాల్‌రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించాలని తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి డేగల కృష్ణమూర్తి అన్నారు. ప్రచారంలో భాగంగా సింగనమల మండలం గుమ్మేపల్లి కల్లుమడి గ్రామపంచాయతీలలో ప్రచారం నిర్వహించారు. గ్రాడ్యుయేట్స్ అభ్యర్థుల ఇంటి వద్దకు వెళ్లి తెలుగుదేశం పార్టీ బలపరచిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.



దుత్తలూరు మండలం సోమలరేగడ, బండకిందపల్లి, రాచవారిపల్లి, పంచాయితీ లలో సచివాలయం, ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయులను, సచివాలయ సిబ్బందిని, పంచాయితీలోని పట్టభద్రుల ఓటర్లను కలసి తూర్పు రాయలసీమ పట్ట భద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్‌కి ఓటువేయాలని విస్తృతంగా ప్రచారం చేపట్టారు.



శాసనమండలి రాయలసీమ తూర్పు పట్టభద్రుల నియోజకవర్గ టిడిపి అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ కు మద్దతుగా చీరాల నియోజకవర్గంలో వివిధ గ్రామాలలోని విద్యాసంస్థలలో ప్రచారం నిర్వహించిన పార్టీ పరిశీలకురాలు పంచుమర్తి అనూరాధ

## ఇన్వెస్టర్ల సదస్సుతో ప్రభుత్వం ఏం వెలగబెట్టింది: గోరంట్ల

ఇటీవల విశాఖపట్నంలో జరిగిన ఇన్వెస్టర్ల సదస్సుతో ప్రభుత్వం ఏం వరగబెట్టిందని రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. సోమవారం రాజమండ్రిలో ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసిపి హయంలో ఎన్నో ప్రతిష్టాత్మక పరిశ్రమలు వచ్చి వెళ్లిపోయాయి. దానికి సమాధానం ఎవరు ఇస్తారని ప్రశ్నించారు. ఈ నిరంకుశ ప్రభుత్వం సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# ఓటుతో ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి





ఓటుతో ప్రభుత్వానిక బుద్ధి చెప్పాలని టిడిపి నేతల అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి తరఫున టిడిపి ఎన్నికల ప్రచారం పాల్గొన్నారు. ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. మాజీ మంత్రివర్యులు కాలవ శ్రీనివాసులు ఆదేశాల మేరకు, గుమ్మఘట్ట మండల క్లస్టర్ ఇంఛార్జి కాల్వ సన్నన్నఆధ్వర్యంలో పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ అభ్యర్థి భూమి రెడ్డి రాంగోపాల్ రెడ్డిని గెలిపించాలంటూ గుమ్మఘట్ట మండలం కలు గోడు పంచాయతీ వెంకటంపల్లి గ్రామంలో పట్టుభద్రుల ఓటర్ల అభ్యర్థులను కలిసి అందరూ ఐక్యంగా మీ ఓటు ద్వారా ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని వివరించారు. మొదటి ఓటును వేసి వేయించి గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలుగోడు జనార్ధన్ రెడ్డి, వెంకటేశులు యూనిట్ ఇంఛార్జి కొలిమి బషీర్, దేవరాజా, సీనియర్ నాయకులు ఈరన్న గారు, మంతేష్, నగేష్ తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల శాసనమండలి ఎన్నికలు ప్రచారంలో భాగంగా తలమంచి పట్నం,వద్దిరాల, ఉప్పలపాడు, మాదాపురం, కోసంతపురం, గ్రామలలో భూమిరెడ్డి రామ గోపాల్ రెడ్డికి మొదటి(1) ప్రాధాన్యత ఓటు వేయాలని జమ్మల మడుగు తెలుగుదేశం పార్టీ ఇందార్జ్ చదిపిరాళ్ళ భూపేష్ సుబ్బరామిరెడ్డి కోరారు.

ఎమ్మెల్సీ రాయలసీమ తూర్పు పట్టభద్రుల నియోజకవర్గ టిడిపి అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ కు మద్దతుగా పర్చూరు నియోజకవర్గం యద్దనపూడి మండలంలో మండల అధ్యక్షులు రంగయ్య అధ్యక్షతన క్లషరు యూనిట్ ఇన్చార్జిలు గ్రామ పార్టీ అధ్యక్షులు బూతు కన్వీనర్లు సమావేశంలో మాట్లాడుతున్న పార్టీ పరిశీలకురాలు భీమనేని వందనాదేవి



## టిడిపి హయాంలోనే అభివృద్ధి: డిప్యూటీ సీఎంకు భీమినేని సవాల్

ఇటీవల డిప్యూటీ సిఎం నారాయణ స్వామి రోడ్లు తమ ప్రభుత్వం లోనే నూతనంగా నిర్మించామని జీ. డీ. నెల్లూరు నియోజకవర్గం సమన్వయకర్త భీమినేని చిట్టిబాబు నాయుడు సవాల్ విసిరారు. పాలసముద్రం మండలం కేంద్రంలోని సోమవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో కొన్ని ప్రాంతాల్లో రోడ్లను చూపుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కే.



నారాయణస్వామి పర్యటన చేశారని , టిడిపి హయాంలో నే రోడ్లు నిర్మాణాలకు అనుమతులు ఇప్పించామని ఆధారాలతో మీడియా ముందుకు వచ్చామని. తాము బహిరంగ చర్చకు సిద్ధమని అన్నారు.

# వైసీపీ ప్రభుత్వాన్ని సాగనంపండి



రాష్ట్రంలో జగన్ మోహన్ రెడ్డిని ఎవ్వరూ నమ్మే పరిస్థితిలో లేరు అని, జగన్ మోహన్ రెడ్డిని గద్దెదింపాలని తెలుగుదేశం పార్టీ మంత్రాలయం నియోజకవర్గం ఇన్ చార్జ్ పాలకుర్తి తిక్కారెడ్డి అన్నారు. తెలుగుదేశం పార్టీ మంత్రాలయం నియోజకవర్గం పరిశీలకులు రామాంజినమ్మ, పరిశీలకులు భీమవరం నాగేశ్వరరావుతో కలిసి కోసిగిలో మండల కన్వీనర్ జ్ఞానేష్ అధ్యక్షతన తెలుగుదేశం పార్టీ బలపరచిన పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిని బలపరచాలని పిలుపునిచ్చారు. కోసిగిలో టీడీపీ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్తల కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. వైయస్సార్ ప్రభుత్వం యువతకు అనేక హామీలు ఇచ్చి, ఒక్క ఉద్యోగం గాని పరిశ్రమలు గాని ఇవ్వకుండా మోసం చేసిందని విమర్శించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే యువత కు ఉద్యోగం, ఉపాధి అవకాశాలు ఎక్కువగా వస్తాయి అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకుర్తి దివాకర్ రెడ్డి, వాణిజ్య విభాగం జిల్లా ఉపాధ్యక్షులు భరద్వాజ్ శెట్టి, తెలుగు రైతు జిల్లా కార్యదర్శి నాడిగేని అయ్యన్న, నాడిగేని రంగన్న, తెలుగు యువత జిల్లా మీడియా కోర్డినేటర్ విజయ రామిరెడ్డి, పంపాపతి, కోండగేని వీరారెడ్డి, సాతూనురు కోసిగయ్య, నాడిగేని వీరారెడ్డి, వడ్డే రామయ్య, పెద్ద భూంపల్లి జనార్ధన్, మారెయ్య, అంపయ్య, రామయ్య, ప్రభాకర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, ఉసేని, గుండేష్, పెద్ద భూంపల్లి హనుమంతు తదితరులు పాల్గొన్నారు.



బీజేపీ దేశ సర్వతోముఖాభివృద్ధి కోసం కృషి చేస్తుంటే విపక్షాలు మాత్రం తమపై వచ్చిన అవినీతి ఆరోపణల నుంచి పరస్పరం కాపాడుకోవడానికి కృషిచేస్తున్నాయని ఎద్దేవా చేశారు.

- సుధాన్షు త్రివేదీ, బీజేపీ అధికార ప్రతినిధి

# రబ్రీదేవి ఇంటిపై సీబీఐ దాడి



ఉద్యోగాల ఎరజూపి భూములను లాక్కున్న కుంభకోణం కేసులో దర్యాప్తు చేసేందుకు బిహార్ మాజీ ముఖ్యమంత్రి, లాలూ ప్రసాద్ యాదవ్ భార్య రబ్రీదేవి ఇంటికి సోమవారం సీబీఐ అధికారుల బృందం చేరుకుంది. ఈ కేసుకు సంబంధించి లాలూ ప్రసాద్ యాదవ్, రబ్రీదేవి, వారి కుమార్తెలు మిసా, హేమ సహా కుటుంబ సభ్యులు ఢిల్లీ కోర్టులో హాజరు కావడానికి వారం రోజుల ముందు రబ్రీదేవి ఇంటిపై సీబీఐ దాడి జరుగుతోంది. సీబీఐ దాడుల గురించి అధికారులు ధ్రువీకరించారు. బిహార్‌లో ఉద్యోగానికి భూ కుంభకోణంపై తాము పాట్నాలోని రబ్రీదేవి ఇంటికి చేరుకున్నామని, తాము రైడ్ కోసమో, సెర్చ్ కోసమో రాలేదని, కేవలం ఆమె నుంచి స్టేట్‌మెంట్ రికార్డు చేసుకునేందుకు మాత్రమే వచ్చామని సీబీఐ బృందం తెలిపింది. ఆమె ఇంటి వెలుపల సీబీఐ అధికారుల హడావుడి దృశ్యాలు ఇంటర్‌నెట్‌లో కనిపించాయి. 2004-2009 మధ్య కాలంలో లాలూ ప్రసాద్ యాదవ్ రైల్వే మంత్రిగా ఉన్న సమయంలో ఉద్యోగాలు ఇప్పించినందుకు ప్రతిఫలంగా కారుచౌక ధరకు భూమిని కొనుగోలు చేశారనే ఆరోపణలపై లాలూ, ఆయన

## ప్రశ్నించేందుకు కాదు, స్టేట్‌మెంట్ కోసమే!

కుటుంబ సభ్యులపై సీబీఐ కేసు నమోదు చేసింది. మొత్తం లాలూ కుటుంబానికి చెందిన 12 మందిని ఈ కేసులో నిందితులుగా సీబీఐ పేర్కొంది. రైల్వే నిర్దేశించిన మార్గదర్శకాలను ఉల్లంఘించి ముంబై, జబల్‌పూర్, కోల్‌కతా, జైపూర్, హాజీపూర్ రైల్వే జోన్లలోని గ్రూప్-డి పోస్టుల్లో వ్యక్తులను ప్రత్యామ్నాయంగా నియమించారని 2022 మేలో నమోదైన ఎఫ్ఐఆర్‌లో సీబీఐ ఆరోపించింది. ఈ వ్యక్తులు తమ భూమి యాజమాన్యాన్ని లాలూ కుటుంబ సభ్యులకు బదిలీ చేశారని, ఆ తర్వాత ఆ కుటుంబం స్వాధీనం చేసుకున్నారనేది లాలూ కుటుంబంపై చేసిన ఆరోపణలు. గతేడాది సీబీఐ దాఖలు చేసిన చార్జిషీట్‌లో లాలూ, ఆయన భార్య, వారి కుమార్తెలు కుట్ర, అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. అయితే ఈ ఆరోపణలను ఆర్జేడీ నేతలు కొట్టిపారేస్తూ, అవి రాజకీయ ప్రేరేపితమని పేర్కొన్నారు. లాలూ ప్రసాద్ యాదవ్ వంటి ప్రతిపక్ష నేతలను టార్గెట్ చేసేందుకు సీబీఐ సహా కేంద్ర ఏజెన్సీలను బీజేపీ దుర్వినియోగం చేస్తోందని ఆరోపించారు. కేంద్ర ఏజెన్సీలను రాజకీయ ప్రయోజనాల కోసం బీజేపీ దుర్వినియోగం చేస్తోందని ఆరోపిస్తూ ఆమె కుమారుడు, బిహార్ ఉప ముఖ్యమంత్రి తేజస్వి యాదవ్‌తో సహా తొమ్మిది మంది ప్రతిపక్ష పార్టీ నేతలు ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాసిన మరుసటి రోజే రబ్రీదేవి ఇంటికి సీబీఐ చేరుకోవడం గమనార్హం. బిహార్‌లో లాలూ యాదవ్‌ను చూసి బీజేపీ భయపడుతోందని, అందుకే కేంద్ర ఏజెన్సీలను పంపుతోందని రబ్రీ దేవి వ్యాఖ్యానించారు.

## బిజేపి నుంచి అన్నా డీఎంకెలోకి!



'తమిళనాడు బీజేపీ ఐటీ చీఫ్ నిర్మల్ కుమార్ సోమవారం బిజెపీకి రాజీనామా చేశారు. ఆ వెంటనే ఆయన అన్నా డీఎంకెలో చేరారు. తాను పార్టీ అభివృద్ధి కోసం గత 15 ఏళ్లుగా ఎంతో నిజాయితీతో పనిచేశానని, కానీ రాష్ట్రంలో పార్టీ నాయకత్వం పార్టీ కోసం కాకుండా స్వార్ధంతో పనిచేస్తోందని ఆయన తన రాజీనామా లేఖలో ఆరోపించారు. సొంత పార్టీ నేతలపై పార్టీ చీఫ్ అన్నామలై నిఘా పెడుతూ వేధింపులకు దిగుతున్నారని ఆయన ధ్వజమెత్తారు. డీఎంకే మంత్రులతో ఆయన కుమ్మక్కవుతున్నారని పేర్కొన్నారు.

## బ్రహ్మోస్ క్షిపణి ప్రయోగం విజయవంతం




భారత నౌకాదళం ఆదివారం అరేబియా సముద్రంలో బ్రహ్మోస్ సూపర్‌సోనిక్ క్షిపణిని విజయవంతంగా పరీక్షించింది. పరీక్షించిన క్షిపణిలో స్వదేశీ సీకర్ అండ్ బూస్టర్' ఉందని అధికారులు తెలిపారు. ఈ క్షిపణిని డీఆర్‌డీఓ రూపొందించింది. బూస్టర్‌తో ఓడ ద్వారా అరేబియా సముద్రంలో బ్రహ్మోస్ క్షిపణిని విజయవంతంగా ప్రయోగించింది. బ్రహ్మోస్ భారత్-రష్యాల సంయుక్త భాగస్వామ్యం. సబ్‌మెరైన్‌లు, నౌకలు, విమానాలు లేదా ల్యాండ్ ప్లాట్‌ఫారాల నుంచి ప్రయోగించగల సూపర్‌సోనిక్ క్రూయిజ్ క్షిపణులను బ్రహ్మోస్ ఎయిర్ స్పేస్ ప్రైవేట్ లిమిటెడ్ ఉత్పత్తి చేస్తుంది. బ్రహ్మోస్ క్షిపణి 2.8 మ్యాక్ వేగంతో లేదా ధ్వని కంటే దాదాపు మూడు రెట్లు వేగంతో దూసుకుపోతుంది. సూపర్‌సోనిక్ క్రూయిజ్ క్షిపణి యాంటీ-షిప్ వెర్షన్‌ను గత ఏడాది ఏప్రిల్‌లో భారత నావికాదళం, అండమాన్-నికోబార్ కమాండ్ సంయుక్తంగా విజయవంతంగా పరీక్షించాయి. భారత్ కూడా బ్రహ్మోస్ క్షిపణులను ఎగుమతి చేస్తోంది. గత ఏడాది జనవరిలో క్షిపణి మూడు బ్యాటరీలను సరఫరా చేయడానికి భారతదేశం ఫిలిప్పీన్స్‌తో 375 మిలియన్ డాలర్ల ఒప్పందాన్ని కుదుర్చుకుంది.

## 20 వరకు సిసోడియాకు జ్యుడీషియల్ కస్టడీ



ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో అరెస్టయిన ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి మనీశ్ సిసోడియాకు 20 వరకు జ్యుడీషియల్ కస్టడీకి సోమవారం న్యాయస్థానం పంపుతూ ఆదేశించింది. గతంలో ఆయనకు విధించిన సీబీఐ కస్టడీ సోమవారం ముగియడంతో ఆయన్ని న్యాయస్థానంలో సీబీఐ హాజరుపరిచింది.

## మేఘాలయలో ఎన్‌పీపీ నేతృత్వంలో సంకీర్ణ సర్కారు..

మేఘాలయలో సింగిల్ లార్జెస్ట్ పార్టీగా నిలిచిన నేషనల్ పీపుల్స్ పార్టీ (ఎన్‌పీపీ) ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధమైంది. యునైటెడ్ డెమొక్రటిక్ పార్టీ , భారతీయ జనతాపార్టీ , హిల్ స్టేట్ పీపుల్స్ డెమొక్రటిక్ పార్టీ, ఇండిపెండెంట్‌లతో కలిసి ఎన్‌పీపీ కూటమిని ఏర్పాటు చేసింది. ఈ కూటమికి 'మేఘాలయ డెమొక్రటిక్ అలయన్స్ 2.0' గా నామకరణం చేశారు. మొత్తం 60 స్థానాలున్న మేఘాలయ అసెంబ్లీలో కూటమి సభ్యుల బలం 45గా ఉంది. ఇక కూటమిలో ప్రధాన పార్టీ, కాన్రాడ్ సంగ్మా నేతృత్వంలోని ఎన్‌పీపీ నుంచి నూతన మంత్రివర్గంలో 8 మందికి పదవులు దక్కనున్నాయి. అదేవిధంగా యూడీపీ నుంచి ఇద్దరు, బీజేపీ, హెచ్ఎస్‌పీడీపీ నుంచి ఒక్కొక్కరు చొప్పున క్యాబినెట్ బెర్త్‌లు దక్కించుకోనున్నారు. ఈ మేరకు ఇ వాళ సంగ్మా నేతృత్వంలో మిత్రపక్షాలు సమావేశమై నిర్ణయం తీసుకున్నాయి. కాగా, కాన్రాడ్ సంగ్మా మంగళవారం మేఘాలయ ముఖ్యమంత్రిగా వరుసగా రెండోసారి ప్రమాణస్వీకారం చేయబోతున్నారు. ఆయనతోపాటు పలువురు మంత్రులు కూడా ప్రమాణం చేస్తారు. ఇటీవల జరిగిన మేఘాలయ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ఈ నెల 2న వెల్లడయ్యాయి. మొత్తం 60 స్థానాలకుగాను ఒక అభ్యర్థి మరణంతో 59 స్థానాలు ఎన్నికలు జరిగాయి. అందులో ఎన్‌పీపీ 26, యూడీపీ 11, కాంగ్రెస్ 5, టీఎంసీ 5, వాయిస్ ఆఫ్ ద పీపుల్స్ పార్టీ 4, బీజేపీ 2, హెచ్ఎస్‌పీడీపీ 2, ఇండిపెండెంట్లు రెండు స్థానాల్లో గెలిచారు.

## లిబియాలో చిక్కుకున్న వారిని రక్షించిన మైనారిటీ కమిషన్

లిబియాలో చిక్కుకుపోయిన 12 మంది భారతీయులను జాతీయ మైనారిటీ కమిటీ రక్షించింది. వీరిని ఉద్యోగాల పేరుతో ఫేక్ జాబ్ రాకెట్ లిబియా తీసుకెళ్లిందని, వారిని సురక్షితంగా స్వదేశానికి తీసుకొచ్చామని జాతీయ మైనారిటీ కమిషన్ (ఎన్‌సిఎం) చైర్‌పర్సన్ ఇక్బాల్ సింగ్ లాల్‌పురా తెలిపారు. ఈ అంశంలో తమకు సహకరించిన విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, ట్యునీషియాలోని భారత రాయబార కార్యాలయానికి కమిషన్ కృతజ్ఞతలు తెలిపింది.

## యడియూరప్పకు తృటిలో తప్పిన ప్రమాదం

కలబురగి కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి, బీజేపీ సీనియర్ నేత బీఎస్ యడియూరప్పకు సోమవారం తృటిలో ప్రమాదం తప్పింది. ఆయన ప్రయాణిస్తున్న హెలికాప్టర్‌లో సాంకేతిక సమస్యలు తలెత్తాయి. వెంటనే అప్రమత్తమైన పైలట్ హెలికాప్టర్‌ను అత్యవసరంగా ల్యాండింగ్ చేయడంతో ప్రమాదం తప్పింది. త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో విజయ్ సంకల్ప్ యాత్రలో పాల్గొనేందుకు యడియూరప్ప వెళ్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది.
హెలికాప్టర్ దిగాల్సిన హెలిపాడ్



గ్రౌండ్‌లో ప్లాస్టిక్, ఇతర వ్యర్థ పదార్థాలు ఉండటంతో హెలికాప్టర్ ల్యాండింగ్ సమయంలో సమస్యలు తలెత్తాయి. పైలట్ చివరి నిమిషంలో చాకచక్యంగా హెలికాప్టర్‌ను ల్యాండ్ చేయకుండా ముందుకు తీసుకు వెళ్లారు. అనంతరం అధికారులు క్లియరెన్స్ ఇవ్వడంతో సురక్షితంగా కిందకు ల్యాండ్ చేశారు.

ప్రపంచం

చైతన్యరథం

https://www.telugudesam.org/

ట్రంప్ ప్రతిపాదించిన 'అమెరికా ఫస్ట్' అనే విధానం నుంచి నేను స్ఫూర్తి పొందాను. జాతి, లింగం, పర్యావరణం అనేవి లౌకిక మతాలుగా మారి అమెరికాను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. నేను అధ్యక్ష పీఠమెక్కితే విద్యాశాఖను రద్దు చేస్తాను. - వివేక్ రామస్వామి



# బడికి వెళ్లాలంటే భయం...భయం

## ఇరాన్‌లో విషప్రయోగాల కలవరం



టెహ్రాన్ - ఇరాన్‌లో విద్యార్థులను బడి భయం వెంటాడుతోంది. ఇరాన్ పాఠశాల విద్యార్థినులను లక్ష్యంగా చేసుకుని అనుమానాస్పద విషప్రయోగాలపై సంక్షోభం ఆదివారం మరింత తీవ్రమైంది. 50కి పైగా పాఠశాలల్లో విషప్రయోగాల ప్రభావం కనిపిస్తోందని అధికారులు అంగీకరిందారరఊ. ఇరాన్ నెలల తరబడి అశాంతిని ఎదుర్కొన్నందున ఈ విషప్రయోగాలు తల్లిదండ్రుల్లో మరింత భయాన్ని పెంచాయని అసోసియేటెడ్ ప్రెస్ (ఏపీ) వార్తా సంస్థ తెలిపింది. జీజీసీ నివేదిక ప్రకారం, నవంబర్ నుంచి ఇరాన్‌లో దాదాపు 700 మంది బాలికలు విషపూరిత వాయువుతో విషప్రయోగానికి గురయ్యారు. పాఠశాలలను బలవంతంగా మూసివేయడానికి ఉద్దేశపూర్వక ప్రయత్నమని చాలామంది భావిస్తున్నారు. మరణాలు సంభవించలేదు కానీ డజన్ల కొద్దీ శ్వాసకోశ సమస్యలు, వికారం, మైకం, అలసటలతో విద్యార్థునులు బాధపడుతున్నారు. ఇలాంటి ఘటనల వెనుక బాధ్యులెవరో, ఎవరున్నారో స్పష్టంగా తెలియడం లేదు. ఇరాన్‌లోని 30 ప్రావిన్సుల్లో 21 పాఠశాలల్లో అనుమానిత కేసులు కనిపించాయని నివేదికలు ఇప్పుడు సూచిస్తున్నాయి. పాఠశాల విద్యార్థినుల అనారోగ్యంపై ఇరాన్‌లో నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. ఈ దాడులు పాఠశాలకు వెళ్లడం కోసం ఇతర బాలికలకు విషప్రయోగం చేయవచ్చనే భయాన్ని పెంచింది. 1979 ఇస్లామిక్ విప్లవం నుంచి 40 సంవత్సరాలకు పైగా బాలికల విద్య ఎన్నడూ సవాలుకు గురికాలేదు. బాలికలు, మహిళలు పాఠశాలలు, విశ్వవిద్యాలయాలకు తిరిగి రావడానికి అనుమతించాలని ఇరాన్ ఆఫ్ఘనిస్థాన్‌లోని తాలిబాన్ ప్రభుత్వానికి పిలుపునిస్తోంది. ఈ నేపథ్యంలో ఈ విషప్రయోగాలకు సంబంధించి ప్రభుత్వ హస్తం ఉందేమోననే అనుమానాలకు తావులేదని భావిస్తున్నారు.

ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే ఇర్నా వార్తా సంస్థ ప్రకారం, ఈ సంఘటనలపై దర్యాప్తు అధికారులు కొన్ని నమూనాలను స్వాధీనం చేసుకున్నారని అంతర్గత మంత్రి అహ్మద్ వహిది శనివారం తెలిపారు.

ప్రజల్లో ప్రశాంతత నెలకొనాలని పిలుపునిచ్చారు. మరోవైపు, ప్రాసిక్యూటర్ జనరల్ తాను నేర పరిశోధనను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. అయితే, అందుబాటులో ఉన్న సమాచారం నేరపూరిత, ముందస్తు చర్యలకు అవకాశం మాత్రమే సూచించిందని ఆయన అన్నారు. గ్యాస్ పాయిజనింగ్ దాడి అంతర్జాతీయ మీడియా దృష్టిని ఆకర్షించిన తరువాత, అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ గత బుధవారం సంఘటనలపై దర్యాప్తును ప్రకటించారు. ఆదివారం రైసీ క్యాబినెట్‌నుద్దేశించి మాట్లాడుతూ, విద్యార్థులు, తల్లిదండ్రుల్లో ఆందోళనను సృష్టించినందుకు మానవత్వానికి వ్యతిరేకంగా జరిగిన నేరంగా ఈ చర్యలను అభివర్ణించారని ఇంటెలిజెన్స్ మంత్రి ఇస్మాయిల్ ఖతీబ్ తెలిపారు. ఆదివారం మరిన్ని దాడులు నమోదవడంతో కాళ్లు, పొత్తికడుపు, మైకం, నొప్పి గురించి పిల్లలు ఫిర్యాదు చేస్తున్న వీడియోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.

## పార్టీలో కాల్పులు: ఇద్దరు మృతి

డగ్లస్‌విల్లే -100 మంది యువకులతో కూడిన జార్జియా పార్టీలో చోటుచేసుకున్న కాల్పుల ఘటనలో ఇద్దరు మృతిచెందారు. జార్జియాలో శనివారం రాత్రి హౌస్ పార్టీలో సుమారు 100 మంది టీనేజర్లు పాల్గొన్నారు. ఏం జరిగిందో ఏమోగానీ గుంపు మధ్య ఒక్కసారిగా కాల్పులు చోటుచేసుకున్నాయి. దాంతో హాహాకారాలు, భయంతో పరుగులు... ఈ ఘటనలో ఇద్దరు మరణించగా, మరో ఆరుగురు గాయపడ్డారు. డగ్లస్‌విల్లే ఇంటిలో ఏమి జరిగిందనే దానిపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించి ఇంతవరకు ఎవరినీ అరెస్టు చేయలేదు. కాల్పులు ఒకరు జరిపారా లేక ఇద్దరు జరిపారా అనేది తేలాల్సి ఉంది. మరణించిన ఇద్దరి పేర్లను అందించడానికి విల్సన్ నిరాకరించారు. అయితే వారు 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్నారని చెప్పారు. డగ్లస్విల్లే జార్జియా రాజధాని నగరమైన అట్లాంటాకు పశ్చిమాన 20 మైళ్ల (32 కిలోమీటర్లు) దూరంలో ఉంది.

## రోహింగ్యా శరణార్థుల శిబిరంలో అగ్నిప్రమాదం: 11 మంది సజీవదహనం



కాక్స్ బజార్ - ప్రపంచంలోనే అతిపెద్ద శరణార్థి శిబిరమైన బంగ్లాదేశ్‌లోని కాక్స్ బజార్‌లో ఆదివారం భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుని 11 మంది సజీవదహనమయ్యారు. సుమారు పదివేలకు పైగా ఇళ్లు దగ్ధమయ్యాయి. ఐఓఎం నిర్వహించే మూడు సైట్లలో భారీ అగ్నిప్రమాదం సంభవించి దాదాపు 45వేల మంది రోహింగ్యా శరణార్థులు నిరాశ్రయులయ్యారు. శిబిరంలో నిర్వహించే ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ మైగ్రేషన్ (ఐఓఎం) ఆరోగ్య కేంద్రం ధ్వంసమైంది. గత సంవత్సరంలో 55 వేల మందికి పైగా కోవిడ్-19 బాధితులకు ఈ ఆరోగ్య కేంద్రం సేవలందించింది. అగ్నిప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. మానవతా సంస్థలు, స్థానిక అధికారుల ప్రకారం, 11 మంది ప్రాణాలు కోల్పోగా 500 మందికి పైగా గాయపడ్డారు. దాదాపు 400 మంది తప్పిపోయారు.

## మార్స్‌డెల్ క్రికెట్ క్లబ్ ఓపెనింగ్ బౌలర్‌గా అమృత్‌వర్ధన్



క్రికెట్ కు జన్మస్థానం అయిన ఇంగ్లాండులో అత్యంత పురాతనమైన క్రికెట్ క్లబ్ అయినటువంటి మార్స్ డెన్ క్లబ్ లో ఓపెనింగ్ బౌలర్ గా తెలుగుదేశం పార్టీ అనుబంధ సంస్థ అయిన ఎన్నారై టిడిపి సెల్ కోఆర్డినేటర్ చప్పిడి రాజశేఖర్ కుమారుడు అమృత్ వర్ధన్ సెలెక్ట్ అయ్యారు. ఈ క్లబ్ 158 ఏళ్ల క్రితం అనగా 1865 లో మొదలైంది. ఈ టీము ఇంగ్లాండ్ లోని అత్యంత ప్రతిష్టాత్మకమైన లీగ్ అయినటువంటి "హడార్స్ ఫీల్డ్" క్రికెట్ లీగ్ లో మొత్తం 12 టీములతో 22 మచ్ లు ఇంగ్లండ్లోని వివిధ పట్టణాలలో ఆడనున్నారు. అమృత్ వర్ధన్ స్పోర్ట్స్ బిజినెస్ మేనేజ్మెంట్ లో మాస్టర్ డిగ్రీని మరియు మరో మాస్టర్ డిగ్రీ కంప్యూటర్ సైన్స్ లో యూకే లోని లీడ్స్ లో పూర్తి చేసారు. అమృత్ చిన్నతనం నుండే క్రికెట్ మరియు ఫుట్ బాల్ లో వివిధ రకాల స్కూల్స్ కాలేజెస్ టోర్నీ లలో పాల్గొనేవారు. ప్రస్తుతం ఇంగ్లాండ్ లోని లీడ్స్ లో నివాసం ఉంటూ అక్కడ పలు రకాల క్లబ్ లలో క్రికెట్ మరియు ఫుట్బాల్ టోర్నీలలో ఆడుతుంటారు.

## ఇమ్రాన్ టీవీ ప్రసంగాలపై నిషేధం



ఇస్లామాబాద్- మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ టీవీ ప్రసంగాలను పాకిస్థాన్ ఎలక్ట్రానిక్ మీడియా వాచ్‌డాగ్ నిషేధించింది. అరెస్టు నుంచి తప్పించుకుని ప్రభుత్వ సంస్థలపై రెచ్చగొట్టే ప్రకటనలు చేసిన ందుకు ఆయనపై ఈ చర్య తీసుకుంటున్నామని వాచ్‌డాగ్ ప్రకటించింది. లాహోర్‌లోని తన జమాన్ పార్క్ నివాసం వెలుపల తన పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ, తాను ఎప్పుడూ ఏ వ్యక్తి లేదా సంస్థ ముందు తలవంచలేదని పాకిస్థాన్ తెహ్రీక్-ఇ-ఇన్సాఫ్ (పీటీఐ) ఛైర్మన్ ఇమ్రాన్ ఖాన్ అన్నారు. పాలక నాయకులపై ఆయన విరుచుకుపడ్డారు. వారు తమ సంపదను విదేశాల్లో దాచి ఉంచారని, చట్టపరమైన కేసుల్లో మాజీ ఆర్మీ చీఫ్ జనరల్ (రిటైర్డ్) కమర్ జావేద్ బజ్వాకు రక్షణ కల్పించారని ఆరోపించారు. తోషాఖానా కేసులో ఖాన్‌ను అరెస్టు చేసేందుకు ఇస్లామాబాద్ పోలీసులు ఆదివారం లాహోర్ నివాసానికి చేరుకున్నారు. అయితే మంగళవారం కోర్టుకు హాజరవుతారని ఆయన న్యాయ బృందం హామీ ఇవ్వడంతో తిరిగి వచ్చారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

అల్లం, డ్రైఫ్రూట్స్ వేసిన పాలు తాగితే శరీరంలో వెచ్చదనం ఏర్పడి, జలుబు రాకుండా కాపాడుతుంది. అలాగే వేడినీటిలో తేనె, నిమ్మరసం కలిపి తాగితే జలుబు తగ్గే అవకాశం ఉంటుంది.



# పుచ్చకాయ గింజలతో అద్భుత ప్రయోజనాలు..!



పుచ్చకాయ మీ రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడంలో పనిచేస్తుంది. అయితే పుచ్చకాయతో పాటు దాని విత్తనాలు కూడా మీ ఆరోగ్యానికి అన్ని విధాలుగా మేలు చేస్తాయి. వాటి గురించి తెలుసుకుందాం. ఈసారి పుచ్చకాయ తిన్నప్పుడు విత్తనాలు పారేయకండి. ఎందుకంటే, వీటిలో ఆరోగ్యానికి ఉపయోగపడే పోషకాలు, ఖనిజాలు అనేకం. ఒమేగా-3, ఒమేగా-6 ఫ్యాటీ యాసిడ్స్ అపారం. ఊబకాయాన్ని తగ్గించే గుణమూ ఉంది. పుచ్చవిత్తనాల నూనె చర్మానికి, జుట్టుకు మేలుచేస్తుంది. పుచ్చ విత్తనాల్లో మెగ్నీషియం ఉంటుంది. ఇది గుండె ఆరోగ్యానికి మంచిది. రక్తపోటు నివారణకు ఉపయోగపడే 'సిట్రులేన్' ఈ విత్తనాల్లో లభిస్తుంది. ఇది చెడు కొలెస్ట్రాల్‌ను పారదోలుతుంది. రోగ నిరోధక వ్యవస్థను మెరుగుపరుస్తుంది. క్యాన్సర్ తదితర వ్యాధుల నుంచి రక్షణకు అవసరమైన యాంటీఆక్సిడెంట్లు ఇందులో విరివిగా ఉంటాయి. ఈ విత్తనాల్లోని మెగ్నీషియం రోగ నిరోధక వ్యవస్థను మెరుగుపరుస్తుంది. మగవారిలో సంతానోత్పత్తికి అవసరమైన జింక్ ఖనిజం పుచ్చ విత్తనాల్లో అపారం. పుచ్చ విత్తనాల సారాన్ని మధుమేహంతో బాధపడుతున్న ఎలుకల మీద ప్రయోగించి సత్ఫలితాలు సాధించారు శాస్త్రవేత్తలు. బెంగళూరులోని రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ అధ్యయనంలో పుచ్చ విత్తనాల్లో ఊబకాయాన్ని పోగొట్టే లక్షణాలూ ఉన్నట్టు గుర్తించారు. ఈ విత్తనాల్లోని మెగ్నీషియం, మాంగనీస్, క్యాల్షియం వంటివి ఆర్థరైటిస్ నివారణలో మంచి ఫలితాలను ఇస్తాయి. అందులోనూ ఫోలిక్ యాసిడ్ మహిళల్లో సంతానలేమిని దూరం చేస్తుంది. ఇందులోని ఫ్యాటీయాసిడ్లు, యాంటీ ఆక్సిడెంట్లు చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి.

## ఆరోగ్య చిట్కాలు

1 శీతాకాలంలో పండ్లను సమృద్ధిగా తీసుకోవాలి. అందులో నారింజ చాలా ప్రజాదరణ పొందిన పండ్లలో ఒకటి. ఇందులో విటమిన్ సి మరియు యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి.



2 చలికాలంలో మసాలా టీ ఉపయోగకరంగా ఉంటుంది. మసాలా దినుసులతో చేసిన చాయ్ (పాలతో లేదా పాలు లేకుండా) మన రోజువారీగా తీసుకుంటే ఎంతో మేలంటున్నారు వైద్య నిపుణులు.



3 మీకు తీవ్రమైన దగ్గు, జలుబు ఉంటే తక్షణ ఉపశమనం అందించడానికి తేనె ఎంతగానో సహాయపడుతుందని పలువురు నిపుణులు సూచిస్తున్నారు. తక్షణ ఉపశమన ప్రభావాన్ని అనుభవించడానికి కొంత అల్లం సారంతో తేనెను జత చేయండి. ఆ తర్వాత రోజువారీగా తీసుకుంటే ఎంతో ప్రయోజనం ఉంటుంది. ఇందులో కూడా మంచి పోషక విలువలు ఉన్నాయి.

## హెల్ప్ డెస్క్

### సీజనల్ వ్యాధులకు యాంటీబయాటిక్స్ అవసరం లేదు: ఐఎంఏ

హెచ్3ఎన్2 వైరస్ కారణంగా ప్రస్తుతం దేశవ్యాప్తంగా సీజనల్ వ్యాధులు పెరుగుతున్నాయని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) తెలిపింది. జలుబు, జ్వరం, దగ్గు వంటి సీజనల్ వ్యాధులకుయాంటీబయాటిక్స్ ఔషధాలు తీసుకోవడం సరికాదని పేర్కొంది. ఈ మేరకు సీజనల్ వ్యాధులకు యాంటీబయాటిక్స్‌మందులు ఇవ్వొద్దని దేశవ్యాప్తంగా ఉన్న వైద్యులు, వైద్య నిపుణులకు ఐఎంఏ సూచించింది. ఈ మేరకు ఐఎంఏ స్టాండింగ్ కమిటీ ఆదేశాలు జారీ చేసింది. ఐఎంఏ జారీ చేసిన ఆదేశాల మేరకు.. జలుబు, దగ్గు, ఒళ్లు నొప్పులు, వికారం, వాంతులు, జ్వరం ఇవన్నీ సాధారణమేనని పేర్కొంది. సీజనల్ జ్వరం ఐదు నుంచి ఏడు రోజుల వరకు ఉంటుందని తెలిపింది. సాధారణ జ్వరం మూడు రోజుల్లో తగ్గిపోతుందని చెప్పింది. అయితే దగ్గు మాత్రం మూడు వారాల వరకు ఉంటుందని నోటీసుల్లో పేర్కొంది.

### పెరుగుతున్న శ్వాస కోశ సమస్యలకు కారణమేంటి?

దేశ వ్యాప్తంగా హఠాత్తుగా పెరుగుతున్న జ్వరం, దగ్గు కేసులకు 'ఇన్‌ఫ్లుయెంజా ఎ ఉపరకం హెచ్3ఎన్2' వైరస్ ప్రధాన కారణమని భారత వైద్య పరిశోధనా మండలి(ఐసీఎంఆర్) గుర్తించింది. ఈ కేసులకు సంబంధించి భారత వైద్య సంఘం(ఐఎంఏ) కీలక సూచనలు చేసింది. దేశవ్యాప్తంగా హఠాత్తుగా వాం తులు, ఒళ్లు నొప్పులు, అతిసారం, గొంతు నొప్పి కేసులు పెరిగాయని వెల్లడించింది. జ్వరం మూడు రోజుల పాటు, దగ్గు మూడు వారాల పాటు కొనసాగుతుందని తెలిపింది. యాంటిబయాటిక్స్‌ను విచక్షణారహితంగా వాడొద్దని సూచించింది. వాతావరణ మార్పులు, వాయు కాలుష్యం వల్ల ఈ రోగాలు వస్తున్నట్టు తెలిపింది. రోగ లక్షణాలకు మాత్రమే చికిత్స చేయాలని వైద్యులకు సలహా ఇచ్చింది. పిల్లలు, పెద్దలు, గర్భిణుల్లో బాధితులు ఎక్కువగా ఉండటంతో వారు జాగ్రత్తగా ఉండాలని సూచించింది. ఆస్తమా రోగులు మరింత జాగ్రత్తగా ఉండాలని తెలిపింది. హెచ్1ఎన్1తో పోలిస్తే హెచ్3ఎన్2 వైరస్ వల్ల ఎక్కువ కేసులు నమోదవుతున్నాయని వైద్యులు చెప్తున్నారు. అపరిశుభ్రత వల్ల కేసుల సంఖ్య మరింత పెరుగుతున్నదని అంటున్నారు. చేతులను సబ్బు, నీళ్లతో కడుక్కోవాలి. వ్యాధి లక్షణాలు కనిపిస్తే మాస్క్ ధరించాలి. రద్దీ ప్రదేశాల్లో తిరగకూడదు. ముక్కు చీదినప్పుడు, దగ్గినప్పుడు నోటికి, ముక్కుకు చేతి రుమాలు లేదా చేయి అడ్డు పెట్టుకోవాలి. ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలి. కండ్లను, ముక్కును తాకవద్దు. ఒళ్లు నొప్పులు, జ్వరానికి పారసిటమాల్ తీసుకోవాలి.



## చిత్రం

చైతన్యరథం
https://www.telugudesam.org/

నెలకో. వారానికో ఒక్కసారి సేవా కార్యక్రమంలో పాల్గొనండి. వారికి నేనున్నా అని చెప్పండి. అనాథ పిల్లలను కలిసిన ఫొటోలను 'హియర్ ఫర్ యూ' అనే హ్యాష్‌ట్యాగ్ ద్వారా నాతో షేర్ చేసుకోండి. మీరు పంపే ఫొటోలను చూసేందుకు ఎదురుచూస్తుంటా' - శ్రీలీల





10 'అమిగోస్' సినిమా ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్‌లో మార్చి 10నుంచి స్ట్రీమింగ్ కానున్నట్లు అధికారిక ప్రకటన వచ్చింది.



### 'ఎన్టీఆర్ 30'లో హీరోయిన్‌గా జాన్వీ

ఎన్టీఆర్, కొరటాల శివ కాంబినేషన్‌లో ఎన్టీఆర్ 30వ సినిమాలో కథానాయికను చిత్రబృందం తాజాగా పరిచయం చేసింది. శ్రీదేవి పెద్ద కుమార్తె, బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ ఇందులో ఎన్టీఆర్ సరసన హీరోయిన్‌గా కనిపించనుందని ప్రకటించింది. ఆమె ఫస్ట్‌లుక్ పోస్టర్‌ని సైతం షేర్ చేసింది. మరోవైపు, ఈ ప్రాజెక్ట్‌లో భాగం కావడంపై జాన్వి సంతోషాన్ని వ్యక్తం చేసింది. "ఎట్టకేలకు ఇది జరుగుతోంది. నేను ఎంతగానో అభిమానించే ఎన్టీఆర్‌తో కలిసి సందడి చేసేందుకు ఆతృతగా ఎదురుచూస్తున్నా" అని ఆమె పేర్కొంది. ఎన్టీఆర్ అంటే తనకెంతో ఇష్టమని.. ఆయనతో కలిసి నటించాలని ఉందని జాన్వీకపూర్ ఇప్పటికే ఎన్నో సందర్భాల్లో వెల్లడించారు. ఎన్టీఆర్ 30లో అవకాశం వస్తే చేస్తానని ఆమె గతంలోనే చెప్పారు. తాజా ప్రకటనతో ఆమె కల నెరవేరినట్లు అయ్యింది. జాన్వీకపూర్‌కు ఇదే తొలి తెలుగు చిత్రం. ఎన్టీఆర్ ఆర్ట్స్, యువసుధా ఆర్ట్స్ పతాకంపై ఈసినిమా రూపుదిద్దుకుంటోంది.



### 'ప్రాజెక్ట్ కె' షూటింగ్‌లో గాయపడ్డ అమితాబ్.. రెండు వారాల బెడ్ రెస్ట్

'ప్రాజెక్ట్ కె' షూట్‌లో అమితాబ్ బచ్చన్‌కు దెబ్బలు తగిలాయి. ఈ విషయాన్ని తన బ్లాగ్ వేదికగా బిగ్‌బి తెలియజేశారు. "ప్రాజెక్ట్ కె షూట్‌లో భాగంగా హైదరాబాద్‌లో జరిగిన షెడ్యూల్‌లో నేను గాయపడ్డాను. యాక్షన్ సీన్స్ చిత్రీకరిస్తున్నప్పుడు కుడివైపు పక్కటెముకలకు దెబ్బ తగిలింది. హైదరాబాద్‌లోని ఏఐజీ ఆస్పత్రిలో తగిన చికిత్స తీసుకున్నాను. ఊపిరి తీసుకుంటున్నప్పుడు ఇబ్బందిగా ఉండటంతో వైద్యులు కొన్ని వారాల పాటు విశ్రాంతి సూచించారు. అందువల్ల పనులన్నింటినీ కొంతకాలంపాటు వాయిదా వేసి.. ముంబయిలోని 'జల్సా' (నివాసం)లో రెస్ట్ తీసుకుంటున్నాను. ఈరోజు సాయంత్రం అభిమానులను కలవలేకపోతున్నా" అని వెల్లడించారు.

## క్రీడలు

భారత్, ఆస్ట్రేలియా 4వ టెస్ట్ మ్యాచ్ మార్చి 9వ తేదీ నుంచి జరగనుంది.



### ఆ మ్యాచ్ ఆడుంటే రాహుల్ కెరీర్ ముగిసేది: శ్రీకాంత్

భారత్ చిత్తుగా ఓడిన మూడో టెస్టు మ్యాచ్‌లో ఆడుంటే రాహుల్ కెరీర్ ముగిసేదని శ్రీకాంత్ అభిప్రాయపడ్డాడు. "ఆ మ్యాచ్‌లో రాహుల్ ఆడకపోవడం సంతోషించదగ్గ విషయమే. ఒకవేళ ఆ పిచ్‌పై ఆడి ఉంటే, చివరి రెండు టెస్టుల్లో పరుగుల బాట పట్టకపోయుంటే రాహుల్ కెరీర్ ముగిసేది. దేవుడి దయ వల్ల మ్యాచ్‌లో అతడు ఆడలేదు. అలాంటి పిచ్‌లపై బ్యాటింగ్ చాలా కష్టం. కోహ్లి సహా ఎవరూ అక్కడ పరుగులు చేయలేరు. ఈ పిచ్‌పై నేను బౌలింగ్ చేసినా వికెట్లు దక్కేవి. టెస్టులకు ఈ పిచ్‌లు మంచివి కావు" అని శ్రీకాంత్ అన్నాడు.

**నేటి మ్యాచ్‌లు**

ఢిల్లీ క్యాపిటల్స్ x యూపీ వారియర్స్
(సా.7.30 నుంచి)

# నాలుగో టెస్టులో గెలవచ్చు

## ఇండోర్ పిచ్ గురించి హెచ్చరించిన గవాస్కర్

బోర్డర్-గావస్కర్ ట్రోఫీ నేపథ్యంలో పిచ్‌లపై విపరీతంగా చర్చ జరుగుతోంది. మూడో టెస్టు జరిగిన ఇండోర్ పిచ్‌కు ఐసీసీ 'పేలవం' రేటింగ్‌తో మూడు డీమెరిట్ పాయింట్లు ఇచ్చింది. దీనిపై మాజీ దిగ్గజం సునీల్ గావస్కర్ మండిపడిన విషయం తెలిసిందే. దీంతో అహ్మదాబాద్ వేదికగా జరిగే నాలుగో టెస్టు పిచ్ ఎలా ఉంటుందనే విషయంపై అందరి దృష్టి నెలకొంది. ఈ నేపథ్యంలో గావస్కర్ పిచ్‌లపై మరోసారి స్పందించాడు. సమతుల్య పిచ్‌లు ఉండాల్సిన అవసరముందని సూచించాడు. 'ఇలాంటి నాణ్యతతో పిచ్‌లు ఉండటం గొప్ప ఆలోచన అని నేను అనుకోను. బ్యాట్, బంతికి మధ్య సమతుల్యత ఉండే పిచ్‌లు ఉండాలి. మొదటి రెండు రోజులు కొత్త బంతి బౌలర్లకు కొంత సహకరించేలా.. బ్యాటర్లు పరుగులు చేయగలిగేలా పిచ్ ఉండాలి. ఆ తర్వాత 3, 4 రోజుల్లో బంతి కాస్త తిరగాలి' అని పిచ్‌ల గురించి సన్నీ వివరించాడు. ఇక అహ్మదాబాద్‌లో ఏం జరుగుతుందో తనకు తెలియదన్నాడు. 'అహ్మదాబాద్ పిచ్ టర్న్ అయితే.. భారత్ గెలిచే అవకాశాలు ఉండొచ్చు.. కానీ, మరోసారి పిచ్‌కు డీమెరిట్ పాయింట్లు వచ్చే ప్రమాదం ఉంది' అంటూ తన అభిప్రాయాన్ని తెలియజేశాడు. ఈ ట్రోఫీలో తొలి రెండు మ్యాచ్‌ల్లో భారత్ విజయం సాధించగా.. మూడో టెస్టులో ఆసీస్ గెలిచి టీమ్ఇండియా ఆధిక్యాన్ని 2-1కి తగ్గించింది. ఇక చివరిదైన నాలుగో టెస్టు అహ్మదాబాద్ వేదికగా మార్చి 9 నుంచి ప్రారంభం కానుంది.



చైతన్యరథం

# పసుపుమయం అవుతున్న తెలంగాణ

**వాడవాడలా ఇంటింటికీ తెలుగుదేశం - క్యాడర్‌లో పెరిగిన జోష్**

ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం రోజురోజుకూ ఊపందుకుంటోంది. సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా 13 పార్లమెంటు నియోజకర్గాలలో ఈ కార్యక్రమాన్ని టీడీపీ శ్రేణులు విజయవంతంగా నిర్వహించాయి. ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమాన్ని విస్తృతంగా జనంలోకి తీసుకెళ్లాలని తెలుగుదేశం పార్టీని ప్రజలకు తెలంగాణ అంతటా కదం తొక్కాలన్న తెలంగాణ టీడీపీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ పిలుపు మేరకు టీడీపీ శ్రేణులు మరింత జోరు పెంచారు. పల్లెలు, పట్టణాలు అనే తేడా లేకుండా ఇంటింటికీ తిరిగి పండుగ వాతావరణంలో పెద్ద ఎత్తున ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమాలను నిర్వహించారు. ముఖ్య నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా ఇంటింటికీ వెళ్లి ఆడపడుచులకు బొట్టు పెట్టారు. కాలనీలు, ప్రధాన కూడళ్లలో పార్టీ జెండాలను ఎగురవేశారు. కొన్ని చోట్లా దేవాలయాలలో పూజలు నిర్వహించి ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా గతంలో ఎన్టీఆర్, చంద్రబాబునాయుడు ప్రభుత్వాలు చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను కరపత్రాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించారు. మంచి కోసం తెలుగుదేశం పార్టీని మరలా ఆదరించాలని కోరారు. బ్యాండు, మేళతాళాలతో ఊరేగింపుగా వెళ్లి ఇంటింటికీ వెళ్లి తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలను నమోదు చేశారు.

**రాష్ట్ర వ్యాప్తంగా.. ఇంటింటికీ తెలుగుదేశం..**

మల్కాజ్ గిరి పార్లమెంట్ పరిధిలోని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్ నగర్ డివిజన్, ఉప్పల్ నియోజవకర్గంలో నాచారం డివిజన్‌లో, కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో కరీంనగర్ రూరల్ మండలంలో, సిరిసిల్ల నియోజకవర్గం ఎల్లారెడ్డి పేట్ మండలంలో, సికింద్రబాద్ పార్లమెంట్ పరిధిలో సనత్ నియోజవకర్గంలో అమీర్‌పేట్ డివిజన్, సికింద్రాబాద్ నియోజకవర్గం మెట్టుగూడ డివిజన్‌లో ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా టీడీపీ శ్రేణులు ఇంటింటికీ తిరిగి పార్టీ సభ్యత్వాలను నమోదు చేశారు. చేవెళ్ల పార్లమెంట్ పరిధిలో రాజేంద్రనగర్ నియోజకవర్గంలో అత్తాపూర్ డివిజన్‌లో, చేవెళ్ల నియోజకవర్గంలో మొయినాబాద్ మండలంలో, మెదక్ పార్లమెంట్ పరిధిలో మెదక్ మండలం కొంటూరులో టీడీపీ నాయకులు, కారకర్తలు ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో ప్రజలను కలుసుకొని టీడీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన మంచి పనులను వివరించారు. మహబూబ్‌నగర్ పట్టణంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పెద్ద పల్లి పార్లమెంటు పరిధిలో రామగుండం మున్సిపాలిటీలో, భువనగిరి పార్లమెంటు పరిధిలో గట్టుప్పల్ మండల కేంద్రంలో, హైదరాబాద్ పార్లమెంటు పరిధిలో చార్మినార్, కార్వాన్ నియోజకవర్గాలలో టీడీపీ నాయకులు ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాల ద్వారా గతంలో టీడీపీ ప్రభుత్వం అమలుచేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. వరంగల్ పార్లమెంట్ పరిధిలో పరకాల నియోజకవర్గం గీసుకొండ మండలం గంగదేవిపల్లి గ్రామంలో, స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గం రఘునాథపల్లి మండలం నడికొండ గ్రామంలో, మహబూబాబాద్ పార్లమెంటు పరిధిలో నర్సంపేట్ నియోజకవర్గంలో నర్సంపేట మండలం గురజాల గ్రామం, ములుగు నియోజకవర్గంలో కొత్తగూడ మండలం రౌతుగూడెం గ్రామంలో, గంగారం మండలం కోమట్ల గూడెం గ్రామంలో, ఇల్లందు నియోజకవర్గంలో ఇల్లందు మున్సిపాలిటీలో, పినపాక పట్టణంలో టీడీపీ నియోజకవర్గ, మండల కో-ఆర్డినేటర్ల ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు పార్టీ సభ్యత్వాలను చేర్పించారు. ఖమ్మం పార్లమెంట్ పరిధిలో మధిర, ఖమ్మం మున్సిపల్ కార్పోరేషన్లో, వైరాలో, నిర్వహించిన ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో టీడీపీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరిగి తెలుగుదేశం పార్టీని ఆశీర్వదించాలని ప్రజలను కోరుతూ ఎక్కడికక్కడ పార్టీ సభ్యత్వాలను నమోదు చేశారు. ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో పార్లమెంట్ అబ్జర్వర్లు, అసెంబ్లీ నియోజకవర్గ కో-ఆర్డినేటర్లు, మండల, మున్సిపల్ కో-ఆర్డినేటర్లు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# తెలుగు మహిళల పొలికేక



ఆడవాళ్ళు అర్ధరాత్రి నడిబజారులో నడవగలిగినప్పుడు భారతదేశానికి నిజమైన స్వాతంత్రం వచ్చినట్టుఅని మహాత్మా గాంధీ అన్నారు. కానీ బాపూ ఈరోజు స్త్రీ పట్టపగలే బజారులో నడవలేక పోతుంది. పసిబిడ్డలకు భద్రత లేదు. అందుకే నీ దగ్గరకు వచ్చాం కళ్ళు తెరిపించమని. అని తెలుగు మహిళా నాయకురాళ్ళు మహాత్మా గాంధీ విగ్రహానికి విజ్ఞప్తి చేశారు. సనత్ నగర్ నియోజకవర్గంలో మాహత్మ గాంధీ విగ్రహం దగ్గర తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే కాట్రగడ్డ ప్రసూన ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కించుకొని మహిళా హక్కుల కోసం తెలుగు మహిళల పొలికేక అనే నినాదంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మీద మహిళా నాయకురాళ్ళు ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలకు చట్టసభల్లో 33% రిజర్వేషన్లు కల్పించాలని. పార్లమెంట్ లో బిల్లు ఆమోదం చెందాలి. బేటీ పడావో. బేటి బచావో సంరక్ష్ కరో.మహిళల మీద జరుగుతున్న అత్యాచారాలు గృహ హింస. వరకట్న వేధింపులు. వీటన్నిటి మీద ఉక్కు పాదం మోపాలని డిమాండ్ చేశారు. గురుకుల పాఠశాలలో సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థుల కాస్మోటిక్ చార్జీలు పెంచాలని కోరారు.



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ యువగళం పాదయాత్రలో సోమవారం టిడిపి జాతీయ ప్రధానా కార్యదర్శి కంభంపాటి రామమోహన రావు పాల్గొన్నారు. టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు గతంలో "వస్తున్నా మీకోసం" యాత్ర కన్నా మరింత జోష్ తో "యువగళం" యాత్ర ఉత్సాహంగా ఉరకెత్తడంపై అభినందనలు తెలిపారు. రెట్టించిన ఉత్సాహంతో ఎన్టీఆర్ స్ఫూర్తితో చంద్రబాబు బాటలో నారా లోకేశ్ ముందడుగేయాలని, ఈ యాత్ర యావత్ తెలుగువారికే దిక్సూచి కావాలని కంభంపాటి రామమోహన్ ఆకాంక్షించారు. వేసవి ఎండలను దృష్టిలో ఉంచుకుని యాత్ర సమయాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు. గతంలో ఎన్టీఆర్, చంద్రబాబుల యాత్రల సందర్భంగా తీసుకున్న చర్యలను గుర్తుచేస్తూ, అశేష ఆంధ్రప్రదేశ్ ప్రజానీకం యావత్తూ "యువగళం" వెన్నంటే నడుస్తుందన్న విశ్వాసం వ్యక్తం చేస్తూ, నిర్విఘ్నంగా, నిర్దిష్ట లక్ష్యం వైపు సాగిపోవాలని అభిలషించారు.



సనత్ నగర్ నియోజకవర్గం అమీర్ పేట్ డివిజన్ లోని సోనాబాయి టెంపుల్ వద్ద నుండి గంగబాయి దొడ్డి. ఈస్ట్ శ్రీనివాస నగర్ తదితర ప్రాంతాలలోఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ శాసన సభ్యురాలు కాట్రగడ ప్రసూన, సికింద్రాబాద్ పార్లమెంటు కోఆర్డినేటర్ పిన్నమనేని సాయిబాబా. రాష్ట్ర బిసి సెల్ మాజీ అధ్యక్షుడు శ్రీపతి సతీష్ కుమార్. డివిజన్ కోఆర్డినేటర్ రాజేంద్ర ప్రసాద్, మహిళా నాయకురాలు సూర్యదేవర లత, కానూరి జయశ్రీ, ఎం.రాజు, బోనాల శ్రీనివాస్ గౌడ్, వాహిద్, ప్రసాద్, యాదగిరి, రాజన్న, మధు, కృష్ణ,సక్కుబాయమ్మ, మూర్తి, శ్రీనివాస్ యాదవ్, మధు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసిన ఈ మెయిల్ ఐడి
crnews.tdp@gmail.com